ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ లో
మీకు నిజం రాసే ధైర్యం ఉందా?
అందుకు
వార్త సంధ్య మీ వేదిక!
రండి — ప్రజల గళంగా,
నిజం కోసం మాతో కలవండి.
ఇప్పుడే రిపోర్టర్ గా చేరండి
vaarthasandhya@gmail.com

RNI TGTEL/25/A5065

vaartha sandhya
# వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు



SEGGEM KIRAN KUMAR
EDITOR & MD
VAARTHA SANDHYA , CM NEWS TV

Published From : Rangareddy e - paper.vaarthasandhya.com సంపుటి : 01 సంచిక : 110 మంగళవారం 07 - 04 - 2026 ఎడిటర్ : సెగ్గెం కిరణ్ కుమార్ పేజీలు : 08 వెల : 6/-

Published From : Rangareddy e - paper.vaarthasandhya.com VOLUME : 01 Issue : 110 Tuesday 07 - 04 - 2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-

## త్వరలోనే ఆదిలాబాద్‌కు విమానాశ్రయకు శంకుస్థాపన

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- త్వరలోనే ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు శంకుస్థాపన చేస్తామని వెల్లడి
- ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు కూడా వేదికలపై మాట్లాడే అవకాశం కల్పిస్తున్నామన్న రేవంత్
- ఆదిలాబాద్ జిల్లాలో అతిపెద్ద పారిశ్రామిక వాడను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడి
- జిల్లాలో త్వరలో యూనివర్శిటీ నిర్మిస్తామన్న సీఎం
- ఆదిలాబాద్ జిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి
- బాసర ఆలయ అభివృద్ధికి రూ.220 కోట్ల మంజూరు చేసినట్లు పేర్కొన్న సీఎం



**వార్త సంధ్య, హైదరాబాద్, ఏప్రిల్ 06 :** గత ప్రభుత్వం తుమ్మిడిహట్టి ప్రాజెక్టును పక్కనపెట్టి ఆదిలాబాద్ జిల్లాకు తీవ్ర అన్యాయం చేసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ సర్కారు తుమ్మిడిహట్టి ప్రాజెక్టును నిర్మించి జిల్లాలో గోదావరి నీళ్లు పారిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు త్వరలోనే శంకుస్థాపన చేస్తామని వెల్లడించారు. ఈ జిల్లాను పారిశ్రామికంగా, పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. త్వరలోనే ఆదిలాబాద్‌కు యూనివర్సిటీ మంజూరు చేసి శంకుస్థాపన చేస్తామని రేవంత్ రెడ్డి వెల్లడించారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలో ఉన్నటువంటి ఆలయాలన్నింటిని అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. ఆదిలాబాద్ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు - మిగతా 2 లో

## అధికారం అంటే గొప్ప బాధ్యత



2 లో

- తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకున్నామన్న భట్టి
- అధికారం అంటే హోదా కాదన్న డిప్యూటీ సీఎం
- 9 రోజుల్లో 9 వేల కోట్ల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేశామని వెల్లడి



2 లో

## సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం

- కోహెడ పండ్ల మార్కెట్ భూములపై సీఎం కన్నుపడిందని ఆరోపణ
- భూములు కనిపిస్తే అమ్మివేయడమే పనిగా పెట్టుకున్నారని ఆగ్రహం
- ప్రభుత్వం రైతుల కోసం పనిచేయాలి తప్ప దళారుల కోసం కాదని విమర్శ

## పాక్ సోషల్ మీడియా సమాచారంతోనే కాంగ్రెస్ నేతల ప్రెస్‌మీట్లు

- ప్రధాని మోదీ, అసోం సీఎం హిమంత
- ప్రతిపక్షం పాకిస్థాన్‌తో సంబంధాలు నెరపుతోందని ఆరోపణ
- కాంగ్రెస్ తీరుకు ఇప్పటికే దేశం పలుమార్లు మూల్యం చెల్లించుకుంటోందన్న మోదీ
- జాతీయ భద్రతకు ఇది పెను ప్రమాదమని ఆందోళన





**వార్త సంధ్య, ఢిల్లీ, ఏప్రిల్ 06 :** కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాకిస్థాన్ సోషల్ మీడియా సమాచారం ఆధారంగా ప్రెస్ కాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తూ భారత ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ప్రధాని నరేంద్రమోదీ ఆరోపించారు. ప్రతిపక్షం పాకిస్థాన్‌తో సంబంధాలు నెరపుతోందని ఆరోపించారు. అసోంలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మాట్లాడుతూ, దేశ భద్రతపై ప్రతిపక్షం వ్యవహరిస్తున్న తీరుకు ఇప్పటికే పలుమార్లు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చిందని విమర్శించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో కూడా కాంగ్రెస్ పాకిస్థాన్ పాటనే పాడిందని మండిపడ్డారు. ఈ సంబంధం ఎప్పటి నుంచో సాగుతోందని - మిగతా 2 లో

## క్రూడాయిల్ ధరలను భారీగా పెంచిన సౌదీ అరేబియా

- అంతర్జాతీయంగా 50 శాతం కంటే ఎక్కువగా పెరిగిన క్రూడ్ ధరలు
- ఉద్రిక్త పరిస్థితులు కొనసాగే అవకాశాలు ఉండటంతో ధరలు పెంచిన సౌదీ
- ఆసియా కొనుగోలుదారులకు అధిక ధరకు సౌదీ ఆరామ్‌కో విక్రయం



2 లో

## దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు పెరగలేదు

- పుష్కలంగా ఆహార నిల్వలు
- కేంద్రం కీలక ప్రకటన
- నిత్యావసర వస్తువుల ధరల విషయంలో కీలక ప్రకటన చేసిన కేంద్ర ప్రభుత్వం
- పశ్చిమాసియా సంక్షోభం కారణంగా దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు పెరగలేదని వెల్లడి
- దేశంలో పుష్కలంగా ఆహార నిల్వలు ఉన్నాయన్న మోదీ సర్కార్





**వార్త సంధ్య, ఢిల్లీ, ఏప్రిల్ 06 :** పశ్చిమాసియా సంక్షోభం కారణంగా దేశంలో నిత్యావసర వస్తువుల ధరల్లో ఎటువంటి అసాధారణ హెచ్చుతగ్గులేమీ లేవని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. దేశవ్యాప్తంగా హోల్‌సేల్, రిటైల్ మార్కెట్లలో ధరలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపింది. ప్రజా పంపిణీ వ్యవస్థ అవసరాలకు, అలాగే ఏవైనా అత్యవసర పరిస్థితులకు సరిపడా గోధుమలు, బియ్యం నిల్వలు తమ వద్ద ఉన్నాయని స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ అదనపు కార్యదర్శి అనుపమ్ మిశ్రా వ్యాఖ్యానించారు. "దేశంలో ఆహార భద్రత పరిస్థితిని వినియోగదారుల వ్యవహారాల శాఖ నిశితంగా గమనిస్తోంది. ఆహార పదార్థాల ధరలను పర్యవేక్షిస్తున్నాం. అలాగే ఆహార పదార్థాల నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్‌ను నిరోధించడానికి కూడా ప్రయత్నాలు చేస్తున్నాం. దేశవ్యాప్తంగా ఉన్న 528 కేంద్రాల నుంచి వినియోగదారుల వ్యవహారాల శాఖ ప్రతిరోజూ 40 రకాల వస్తువుల ధరలను పొందుతుంది. హోల్‌సేల్, రిటైల్ ధరలు మొబైల్ యాప్‌లో అప్డేట్ చేస్తున్నాం. ఇప్పటివరకు మేము గమనించిన వరకు నిత్యావసర వస్తువుల ధరల్లో ఎటువంటి అసాధారణ హెచ్చుతగ్గులు లేవు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది పప్పుధాన్యాల ఉత్పత్తి ఎక్కువగా ఉంది. ప్రభుత్వం వద్ద 28 లక్షల టన్నుల పప్పుధాన్యాల బఫర్ స్టాక్ ఉంది. ఉల్లిపాయలు, బంగాళదుంప, టమాటాల ఉత్పత్తి దాదాపు గతేడాది స్థాయిలోనే ఉంది." అని అనుపమ్ మిశ్రా పేర్కొన్నారు. 1955 నాటి నిత్యావసర వస్తువుల చట్టం ప్రకారం, వస్తువుల బ్లాక్ మార్కెటింగ్ లేదా నిల్వలకు వ్యతిరేకంగా చర్యలు తీసుకునే అధికారం - మిగతా 2 లో



2 లో

## పదో తరగతి విద్యార్థులకు 7 మార్కులు అదనం

- మార్కులు కలపాలని ఏపీ ఎస్ఎస్‌సీ బోర్డు నిర్ణయం
- ప్రశ్నాపత్రాల్లో అస్పష్టంగా ఉన్న ప్రశ్నలు
- హిందీలో 2, ఇంగ్లిష్ సబ్జెక్టులో 5మార్కులు కలపాలని నిర్ణయం
- ఆ ప్రశ్నలను అటెంప్ట్ చేసిన విద్యార్థులందరికీ కలవనున్న మార్కులు

## 'మావిగన్' అనడం ఆయన పిచ్చికి నిదర్శనం



2 లో

- యాడికి సభలో సీఎం చంద్రబాబు
- 2027 గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం
- యాడికి సభలో పలు శాఖల అధికారుల పనితీరుపై సమీక్ష, హెచ్చరికలు
- ప్రపంచానికి రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తయారు చేస్తామని హామీ
- రాష్ట్రానికి అమరావతి ఒక్కటే రాజధాని అని మరోసారి స్పష్టం చేసిన చంద్రబాబు

## ప్రతీ ఎకరాకు నీరిచ్చే బాధ్యత ప్రభుత్వానిది

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు
- భూగర్భ జలాలు పెంచాం
- గతంలోనే ఇంకుడుగుంతలు, పంటకుంటలు తవ్వించాం
- ఎన్టీఆర్ జలసిరి, నీరు-మీరు, నీరు-ప్రగతి తీసుకువచ్చాం
- "నీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యత" కార్యక్రమంలో సీఎం చంద్రబాబు
- బ్యాంకుల్లో డబ్బు దాచినట్లే భూగర్భాన్ని జల బ్యాంకుగా మారుద్దామన్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- చెరువులు, సాగునీటి కాలువల్ని ఆక్రమించిన వారు స్వచ్ఛందంగా వదులుకోవాలని స్పష్టం





**వార్త సంధ్య, అమరావతి, ఏప్రిల్ 06 :** బ్యాంకుల్లో డబ్బు దాచినట్లే భూగర్భాన్ని జల బ్యాంకుగా మారుద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. అలా చేస్తే ఏపీలో కరవే ఉండదన్నారు. చెరువులు, సాగునీటి కాలువల్ని ఆక్రమించిన వారు స్వచ్ఛందంగా వదులుకోవాలని స్పష్టం చేశారు. లేదంటే అధికారులు కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. 2027 గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తి చేస్తామని పునరుద్ఘాటించారు. "నీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యత" అంటూ అనంతపురం జిల్లా యాడికిలో నిర్వహించిన - మిగతా 2 లో

# సంపాదకీయం

## ఆర్టెమిస్ సందేశం!

చందమామ రావే అని పిలవడానికి అలవాటుపడిన మనకు, మేమే వస్తున్నామని చెప్పడం గర్వంగా ఉంటుంది. నేలమీదనుంచి నెలవంకను చూడటమే తెలిసిన మనకు, అంత ఎత్తునుంచి భూగోళమే నెలవంకలా కనిపిస్తున్నందుకు ఆనందం కలుగుతుంది. ఆర్టెమిస్ ప్రయాణంలో మరెన్ని అద్భుతాలు చూడబోతున్నామో తెలియదు కానీ, ఆ నలుగురినీ మోసుకుంటూ, నిప్పులు చిమ్ముతూ నింగికెగసిన ఆ దృశ్యమే ప్రపంచాన్ని సంభ్రమంలో ముంచెత్తింది. అంతరిక్షం నుంచి అందుతున్న ఆ పుడమి చిత్రాలు మనసు పులకరింపచేస్తున్నాయి. చంద్రుడి మీదకు ఉరికేందుకు భూమి చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నప్పుడు ఆ యాత్రికులకు వెనుకగా భూగోళం ఎంతో అందంగా కనిపించిందట. పదిరోజుల పాటు ఈ యాత్ర సేకరించబోయే జ్ఞానం, అందించబోయే అనుభవం చంద్రుడి మీద మరో రెండేళ్ళలో కాలూనడానికీ, ఆవాసాలు ఏర్పాటు చేసుకొని, గురుడి చుట్టూ ప్రదక్షిణలు చేయడానికీ ఉపకరిస్తాయి. వారంలో వెనక్కువస్తానని బయలుదేరిన సునీతా విలియమ్స్, నెలల తరబడి అంతరిక్ష కేంద్రంలో చిక్కుకొని, మళ్ళీ నేలమీద కాలూనుతానో లేదో తెలియనిస్థితిలో, తాను అక్కడనుంచి తెలుసుకున్న సత్యాలు కొన్ని ఆ తరువాత మనకు తెలియచెప్పింది. మొత్తం సౌరవ్యవస్థలో ఈ భూమి చాలా చిన్నదని చెబుతూ, మనకే అంతా తెలుసునన్నది పచ్చి అబద్ధమనీ, తెలిసినదానికంటే తెలియందే ఎక్కువని ఆమె గుర్తుచేసింది. అంతరిక్షం నుంచి భూమిని చూసిన తరువాత జీవితం పట్ల తన దృక్పథమే మారిపోయిందన్నారు ఆమె. అది నిర్వేదం కాదు. అక్కడనుంచి ఎంతో అందంగా, ఒకటిగా కనిపించే ఈ భూమిమీద దేశాల మధ్య ఉన్న చీలికలు, అడ్డుగోడలు, ఆధిపత్యపోరాటాలు ఆమెకు తుచ్ఛమైనవిగా అనిపించాయి. అంతరిక్షం నుంచి మన గ్రహాన్ని చూస్తే అంతా ఒకటిగానే ఉంటుంది, అదే నేల, అదే నీరు, అదే గాలి.. సాటి మనుషులపై ద్వేషం ఊహకు కూడా అందనిది, అర్థంలేనిది అన్నారామె. చందమామను చుట్టిరావడానికి ఆర్టెమిస్ తన అంతరిక్షయాత్ర ఆరంభించిన వేళలోనే, ప్రస్తుతం భూగోళం మీద జరుగుతున్న యుద్ధాలన్నింటినీ దయుంచి ఆపివేయమంటూ నాలుగువేలమంది శాస్త్రవేత్తలు ఓ బహిరంగలేఖ రాశారు. నోబెల్ సహా అంతర్జాతీయస్థాయిలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన అవార్డులు పొందిన అనేకులు దీనిమీద సంతకాలు చేశారు. సాటిమనిషిని ప్రేమించలేనివాడు, మానవజాతి మనుగడను కాంక్షించలేనివాడు శాస్త్రవేత్త కాలేడని అంటారు. కాస్తంత మానవత్వంతో వ్యవహరించి ఈ యుద్ధాన్ని ఆపాలని వారంతా ఇజ్రాయెల్ అధ్యక్షుడు బెంజమీన్ నెతాన్యాహూను, ఐక్యరాజ్యసమితి అధినేతను ఈ లేఖలో కోరారు. ప్రపంచాన్ని ఆధునికయుగంలోకి తీసుకుపోవాలని శాస్త్రవేత్తలంతా కృషిచేస్తుంటే, కొందరు స్వార్థపరులైన దేశాధినేతలు ఈ భూమండలాన్ని వేలాది సంవత్సరాల వెనక్కు నెట్టేస్తున్నారని, యుద్ధాలు ఇలాగే కొనసాగితే దాని దుష్ప్రభావం ఈ గ్రహం మీద తీవ్రంగా ఉంటుందని వారు హెచ్చరించారు. ఒకపక్క యుద్ధాల్లో దేశాలు ధ్వంసమైపోతూ, వేలాదిమంది కన్నుమూస్తూ, లక్షలమంది నిరాశ్రయులైపోతూంటే, మిగతా ప్రపంచమంతా యుద్ధం సృష్టించిన విపరీత పరిస్థితులకు బలైపోతోంది. సుదీర్ఘకాలంలో మానవ ఆవాసాల ఏర్పాటుకు ఆర్టిమెస్ యాత్ర ఉపకరిస్తుందని విశ్లేషకులు లెక్కలు కడుతున్నారు. యుద్ధాలతోనూ, ప్రకృతి విధ్వంసంతోనూ ఈ భూమండలాన్ని సర్వనాశనం చేస్తున్నవారు తమ భావితరాల ఉనికికోసం ఏర్పాట్లు చేసుకుంటున్నారని కొందరు ఎగతాళి చేస్తున్నారు. చంద్రుడిమీద ప్రయోగాల్లో ముందంజలో ఉన్న చైనాను వెనక్కునెట్టేందుకు ఆర్టిమెస్ యాత్ర అమెరికాకు ఉపకరిస్తుంది. నాసా తన ఇతర ప్రణాళికలన్నీ పక్కనబెట్టి, యాభైయేళ్ళ తరువాత మళ్ళీ చంద్రుడి దగ్గరకు పరుగులు పెట్టడానికి చైనాతో పోటీ ప్రధానకారణం. స్పేస్ ఎక్స్, బ్లూ ఆరిజాన్ వంటి సంస్థలను సైతం నాసా తనకు సాయంగా రంగంలోకి దించి, సాంకేతిక పరిజ్ఞానాన్ని మెరుగుపరుచుకొని మరో రెండేళ్ళలో ఆర్టెమిస్4 మిషన్ ద్వారా అమెరికన్లను అక్కడ దింపేందుకు సిద్ధపడుతోంది. మొన్న ఫిబ్రవరిలో చైనా తన శక్తిమంతమైన మార్చ్10 రాకెట్‌కు పరీక్షలు విజయవంతంగా నిర్వహించిన నేపథ్యంలో, అది కూడా మరో నాలుగేళ్ళలోపే చైనీయులను అక్కడ దింపే అవకాశాలున్నాయి. ఈ పరుగుపందెంలో ఎవరు ముందుగా చందమామ మీద కీలకప్రాంతాల్లో మకాం వేస్తారన్నది అటుంచితే, ప్రపంచశాస్త్రవేత్తలంతా అభ్యర్థించినట్టుగా అన్ని యుద్ధాలకు స్వస్తిచెప్పి, ముందు మానవసమాజాన్ని రక్షించుకోవడం ముఖ్యం.

## పదో తరగతి విద్యార్థులకు 7 మార్కులు అదనం

**మొదటిపేజీ తరువాయి** – ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ ఇటీవల పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులకు ఊరటనిచ్చేలా అదనపు మార్కుల కేటాయింపుపై కీలక నిర్ణయం తీసుకుంది. ప్రశ్నాపత్రాల్లో దొర్లిన సాంకేతిక పొరపాట్లు, అస్పష్టంగా ఉన్న ప్రశ్నల వల్ల విద్యార్థులు నష్టపోకూడదనే ఉద్దేశంతో ఎస్ఎస్‌సీ బోర్డు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. బోర్డు నిపుణుల కమిటీ నివేదిక ప్రకారం, హిందీ సబ్జెక్టులో సందిగ్ధంగా ఉన్న ప్రశ్నల కారణంగా 2 మార్కులు, ఇంగ్లిష్ సబ్జెక్టులో తలెత్తిన లోపాల వల్ల 5 మార్కులు.. మొత్తంగా 7 మార్కులను అదనంగా కలపనున్నారు. ప్రశ్నలు స్పష్టంగా లేని చోట వాటిని అటెంప్ట్ చేసిన విద్యార్థులందరికీ ఈ మార్కులు లభిస్తాయి. ఇది విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెరగడమే కాకుండా, మెరుగైన గ్రేడింగ్ సాధించడానికి దోహదపడనుంది. అయితే, మరో మూడు ప్రశ్నలపై తల్లిదండ్రులు అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికీ, వాటిలో ఎలాంటి తప్పులు లేవని బోర్డు స్పష్టం చేసింది. ఇప్పటికే డీఈవోలకు, మూల్యాంకనం చేసే ఉపాధ్యాయులకు ఈ అదనపు మార్కుల కేటాయింపుపై బోర్డు స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేసింది.

## అధికారం అంటే గొప్ప బాధ్యత

**మొదటిపేజీ తరువాయి** – తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదిలాబాద్ జిల్లా పిప్రి బహిరంగ సభలో మాట్లాడుతూ, 'పీపుల్స్ మార్చ్' పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకున్నామని, తమకు అధికారం అంటే హోదా కాదు, బాధ్యత అని ఆయన అన్నారు. కేవలం 9 రోజుల్లోనే రూ. 9 వేల కోట్లను రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో జమ చేశామని వివరించారు. ప్రతి కుటుంబానికి వర్తించేలా రూ. 5 లక్షల ఇందిరమ్మ బీమా పథకాన్ని తీసుకువచ్చామని, ఇళ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు వేగంగా సాగుతోందని చెప్పారు. సామాజిక అంతరాలు లేని సమాజం కోసం రాష్ట్ర వ్యాప్తంగా 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్' నిర్మిస్తున్నామని తెలిపారు. ఆదాయాన్ని సృష్టించి, ఆ సంపదను ప్రజలకే పంచడం తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. నాడు పాదయాత్రలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని నూటికి నూరు శాతం అమలు చేస్తామని భట్టి విక్రమార్క ఈ సందర్భంగా ప్రజలకు భరోసా ఇచ్చారు.

## సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం

**మొదటిపేజీ తరువాయి** – తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ శివారులోని కోహెడ పండ్ల మార్కెట్ భూములపై ముఖ్యమంత్రి కన్నుపడిందని ఆరోపించారు. ఎక్కడైనా భూములు కనిపిస్తే చాలు వాటిని అమ్మివేయడమే పనిగా పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లాలోని కోహెడ పండ్ల మార్కెట్ స్థలాన్ని సబితా ఇంద్రారెడ్డితో కలిసి హరీశ్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వాలు రైతుల కోసం పనిచేయాలి తప్ప దళారుల కోసం కాదని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో మార్కెట్ భూసేకరణలో భాగంగా రూ.10 కోట్లు రైతులకు ఇప్పించామని, కోహెడలో ప్రపంచ అతిపెద్ద ఫ్రూట్ మార్కెట్ కట్టాలని భావించామని తెలిపారు. వెయ్యి కోట్ల రూపాయలతో డీపీఆర్ తయారు చేశామని, వందేళ్లను దృష్టిలో పెట్టుకుని మార్కెట్‌కు రూపకల్పన చేసినట్లు తెలిపారు.

## పాక్ సోషల్ మీడియా సమాచారంతోనే కాంగ్రెస్ నేతల ప్రెస్‌మీట్లు

**మొదటిపేజీ తరువాయి** – అన్నారు. జాతీయ భద్రతకు ఇది పెను ప్రమాదమని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులపై అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ముఖ్య నాయకులు ఇటీవల రెండు ప్రెస్ కాన్ఫరెన్స్‌లు నిర్వహించారని, ఇందుకు సంబంధించిన సమాచారాన్ని వారు పాకిస్థాన్ సామాజిక మాధ్యమాల నుంచి తీసుకున్నట్లు గుర్తించామని ఆరోపించారు. నిన్న పవన్ ఖేరా, గౌరవ్ గొగోయ్ ఢిల్లీలో, గౌహతిలో రెండు మీడియా సమావేశాలు నిర్వహించారని తెలిపారు. ఈ ప్రెస్ కాన్ఫరెన్స్ సందర్భంగా వారు మాట్లాడిన సమాచారం పాక్ సోషల్ మీడియా నుంచి తీసుకున్నదేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసోంలో ఎన్నికలను ప్రభావితం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు పడుతున్న సమయంలో పాకిస్థాన్ ఛానల్ 11 టాక్ షోలు నిర్వహించిందని, ఇలా ఇంతకుముందు ఎప్పుడూ జరగలేదని తెలిపారు. ఈ ప్రతి టాక్ షోలోనూ కాంగ్రెస్ గెలవాలని పాకిస్థాన్ మీడియా కోరుకుందని వెల్లడించారు. హిమంత బిశ్వశర్మ భార్యకు మూడు దేశాల పాస్‌పోర్టులు ఉన్నాయని, దీనితో పాటు ఆమె ఆస్తులను అఫిడవిట్‌లో పేర్కొనలేదని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. ఈ ఆరోపణలపై హిమంత బిశ్వ శర్మ తీవ్రంగా స్పందించారు. సాక్ష్యం లేకుండా తప్పుడు ఆరోపణలు చేసినందుకు కేసు నమోదు చేయవచ్చని అన్నారు. ఎన్నికల సమయంలో కావాలని ఇలాంటి ఆరోపణలు చేశారని మండిపడ్డారు. ఇందుకు కాంగ్రెస్ శిక్ష అనుభవించక తప్పదని హెచ్చరించారు. తనపై చేసిన ఆరోపణలకు గాను తన భార్య కేసు పెట్టినట్లు హిమంత బిశ్వశర్మ తెలిపారు. పోలీసులు చట్టప్రకారం చర్యలు తీసుకుంటారని అన్నారు.

# ప్రతీ ఎకరాకు నీరిచ్చే బాధ్యత ప్రభుత్వానిది

**మొదటిపేజీ తరువాయి** – కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. తొలుత భూగర్భ జలాల పెంపు విధానాలపై ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ఉత్తమ విధానాల గురించి కలెక్టర్, ఎమ్మెల్యేలు సీఎంకు వివరించారు. ప్రతీ ఎకరాకు నీరిచ్చే బాధ్యత ప్రభుత్వానిదని చెప్పిన సీఎం దాన్ని సద్వినియోగం చేసుకునే బాధ్యత ప్రజలదని స్పష్టం చేశారు. రాయలసీమను ప్రపంచానికే హార్టికల్చర్ హబ్‌గా తయారు చేస్తున్నట్లు ప్రకటించారు. అనంతపురంలో జిల్లాలో భూగర్భ జలాలను 11.25 మీటర్లకు తీసుకొచ్చామని సీఎం చంద్రబాబు తెలిపారు. నీటిఎద్దటి లేకుండా చేసేందుకు అండగా ఉంటామన్నారు. రాయలసీమలో సాగునీటి కోసం కొట్లాటలు ఉండేవని గుర్తు చేశారు. అన్నమయ్య జిల్లాలో భూగర్భ జలాలు బాగా పెరిగాయన్నారు. భూగర్భ జలాలు పెరిగితే కరెంట్ ఖర్చులు కూడా తగ్గుతాయన్నారు.

**వేల టీఎంసీలు వృథాగా సముద్రంలోకి :** "శ్రీశైలం, మల్యాలలో పంపులు పెట్టి నీరు తెస్తున్నాం. యాడికి మండలాన్ని పూర్తిగా సస్యశ్యామలం చేసే బాధ్యత మాది. ఈ ఏడాది 70 టీఎంసీల నీటిని అనంతపురం జిల్లాకు తీసుకువచ్చాం. నీరు సమృద్ధిగా ఉంటేనే రాయలసీమ రతనాలసీమగా మారుతుంది. దేశంలోనే ఎక్కువ పళ్లు, కూరగాయలు పండే జిల్లాగా అనంతపురాన్ని మారుస్తాం. గోదావరి, కృష్ణా నుంచి వేల టీఎంసీలు సముద్రంలోకి వృథాగా పోతున్నాయి. గంగా నుంచి కావేరి వరకు నదుల అనుసంధానం జరగాలి. ఈ 21 నెలల్లో పోలవరం డయాఫ్రం వాల్ కొత్తది కట్టాం" అని చంద్రబాబు తెలిపారు.

**గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరం పూర్తి :** "వర్షపు నీటి విలువ రాయలసీమ రైతులకు బాగా తెలుసు. గతంలోనే ఇంకుడుగుంతలు, పంటకుంటలు తవ్వించాం. ఎన్టీఆర్ జలసిరి, నీరు–మీరు, నీరు ప్రగతి తీసుకువచ్చాం. మైక్రో ఇరిగేషన్‌లో దేశంలోనే నంబర్ వన్‌గా ఉన్నాం. రాయలసీమలో 63 శాతం పంటలను మైక్రో ఇరిగేషన్ కిందికి తీసుకొచ్చాం. మైక్రో, డ్రిప్ ఇరిగేషన్ వల్ల రాయలసీమ హార్టీకల్చర్ హబ్‌గా తయారైంది. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరాన్ని పూర్తి చేస్తాం. పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేస్తాం. రాష్ట్రంలోని జలాశయాలన్నీ జలకళ సంతరించుకున్నాయి. నీటిని నిల్వ చేసుకుంటే చాలు అదే సంపద సృష్టిస్తుంది" అని చంద్రబాబు అన్నారు. "నీటిబొట్టు విలువ ప్రతి ఒక్కరూ గ్రహించాలి. భూమినే ఒక జలాశయంగా మార్చుకోవాలి. గతంలోనే ఇంకుడుగుంతలు, పంటకుంటలు తవ్వించాం. ఎన్టీఆర్ జలసిరి, నీరు–మీరు, నీరు–ప్రగతి తీసుకువచ్చాం. పరిగెత్తే నీటిని నడిపించాలి, నడిచే నీటిని పంటలకు మళ్లించాలి. రాయలసీమలోని 20 వేల చెరువులు పూర్తిగా నింపాం. భూగర్భ జలాలు పెంచాం, ఇంకా పెంచేందుకు చర్యలు. ప్రతీ ఎకరాకు నీరిచ్చే బాధ్యత ప్రభుత్వానిది. గోదావరి, కృష్ణా నుంచి వేల టీఎంసీలు సముద్రంలోకి వృథాగా పోతున్నాయి. రాష్ట్రంలోని జలాశయాలన్నీ జలకళ సంతరించుకున్నాయి. నీళ్లు నిల్వ ఉంచుకుంటే చాలు, అవే సంపద సృష్టిస్తాయి.

**జగన్‌కు పిచ్చి ముదిరింది :** నదుల అనుసంధానంతో ఏపీకి నీటి భద్రత కల్పిస్తామన్న సీఎం సాగునీటి చెరువులు, కాలువలను పునరుద్ధరించే విషయంలో రాజీ పడొద్దని అధికారులకు తేల్చిచెప్పారు. ఇదే సమయంలో అమరావతి విషయంలో వైఎస్సార్సీపీ తీరును తూర్పారబట్టిన చంద్రబాబు, జగన్‌కు పిచ్చి ముదిరిందని ఎద్దేవా చేశారు. మావిగన్ అంటూ పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని వైఎస్సార్సీపీపై సీఎం చంద్రబాబు విరుచుకుపడ్డారు. వారికి మావిగన్ పిచ్చి ముదిరిందని మండిపడ్డారు. "రాష్ట్రంపై పగబట్టారు ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. అమరావతి దేవతల రాజధాని పేరు పలికితే పుణ్యం వస్తుంది. అమరావతి పేరు పలకడం ఇష్టం లేకపోతే ఇంట్లోనే ఉండండి. రాష్ట్రానికి ఒకే రాజధాని అది అమరావతి" అని సీఎం స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఏపీకి రూ.21 లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయన్న చంద్రబాబు, అమరావతి, విశాఖ, తిరుపతి మెగా సిటీలుగా అభివృద్ధి చెందుతాయని చెప్పారు.

# 'మావిగన్' అనడం ఆయన పిచ్చికి నిదర్శనం

**మొదటిపేజీ తరువాయి** – దశాబ్దాలుగా కరవుతో అల్లాడుతున్న అనంతపురం జిల్లాలో శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. నీటి భద్రత కల్పించడం ద్వారా రాయలసీమ రూపురేఖలు మార్చడమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఆయన ప్రకటించారు. సోమవారం అనంతపురం జిల్లా యాడికిలో నిర్వహించిన 'నీటి భద్రత–రైతు సంఘాల బాధ్యత' కార్యాచరణ ప్రారంభ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంద రోజుల ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన చంద్రబాబు, రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసేందుకు తన వద్ద స్పష్టమైన ప్రణాళిక ఉందని, దానిని సమష్టిగా సాధిద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు.

**ఒకే రాజధాని అమరావతి.. మూడు ముక్కలాట వద్దు**

రాష్ట్రానికి ఒకే రాజధాని ఉంటుందని, అదే అమరావతి అని చంద్రబాబు మరోసారి పునరుద్ఘాటించారు. గత ప్రభుత్వ మూడు రాజధానుల విధానాన్ని 'మూడు ముక్కలాట'గా అభివర్ణించారు. "గతంలో మీ రాజధాని ఏదని బయట అడిగితే చెప్పలేక నామోషీ పడే పరిస్థితి ఉండేది. ఇప్పుడు గర్వంగా నా రాజధాని అమరావతి అని చెప్పుకునే ధైర్యం వచ్చింది" అని అన్నారు. దేవతల రాజధాని అయిన అమరావతి పేరు పలకడానికి కూడా ఇష్టం లేని వాళ్లు రాష్ట్రాన్ని నాశనం చేశారని, ప్రత్యర్థి పార్టీ నేత అమరావతిని 'మావిగన్' అనడం ఆయన పిచ్చికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా బెదిరింపులకు పాల్పడుతున్నారని, ఇలాంటి రాజకీయాలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

**అధికారుల పనితీరుపై సీఎం సమీక్ష.. అక్కడికక్కడే క్లాస్**

ఈ సభలో చంద్రబాబు తనదైన శైలిలో రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీఎస్) ద్వారా సేకరించిన ప్రజాభిప్రాయం ఆధారంగా వివిధ ప్రభుత్వ శాఖల పనితీరును సమీక్షించారు. తాడిపత్రి నియోజకవర్గంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (76 శాతం), హౌసింగ్ (72 శాతం) వంటి శాఖలు ఉత్తమ పనితీరు కనబరచాయని అభినందించారు. అదే సమయంలో, జిల్లా స్థాయిలో పనితీరు బాగాలేని అధికారులను వేదికపైనే నిలదీశారు. ముఖ్యంగా పంచాయతీ రాజ్, కాలేజీ ఎడ్యుకేషన్, రోడ్లు, విద్యుత్, వ్యవసాయం వంటి శాఖల్లో జిల్లా స్థాయి రేటింగ్స్ తక్కువగా ఉండటంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. డీపీఓ, ఆర్అండ్‌బీ, ఎలక్ట్రికల్ అధికారులను పిలిచి పనితీరు మెరుగుపరచుకోవాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. "నేను గౌరవంగా మాట్లాడుతున్నా, మరోసారి రివ్యూకి వచ్చినప్పుడు గట్టిగా మాట్లాడతా, పనితీరు మెరుగుపడాలి" అని స్పష్టం చేశారు. ఉచిత ఇసుక విధానంలో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే ఉద్యోగం ఊడుతుందని మైనింగ్ అధికారులను హెచ్చరించారు.

**జల భద్రతే లక్ష్యం.. భూగర్భ జలాలే సంపద**

నీటి విలువ తనకు పూర్తిగా తెలుసని, నీటి భద్రత కోసం మూడు దశాబ్దాలుగా పనిచేస్తున్నానని చంద్రబాబు గుర్తుచేశారు. "పరిగెత్తే నీటిని నడిపించాలి, నడిచే నీటిని నిలబెట్టాలి, నిలబడిన నీటిని భూగర్భ జలాలుగా మార్చాలి, భూమిని ఒక జలాశయంగా చేసుకోవాలి" అనే తన నినాదాన్ని పునరుద్ఘాటించారు. గతంలో టీడీపీ ప్రభుత్వం నీరు–చెట్టు, పంట కుంటలు, ఇంకుడు గుంతలు, సూక్ష్మ సేద్యం, రైన్ గన్లు వంటి అనేక కార్యక్రమాల ద్వారా భూగర్భ జలాలను పెంచిందని వివరించారు. కేవలం గత 21 నెలల్లోనే రాష్ట్రంలో భూగర్భ జలమట్టం 1.92 మీటర్లు పెరిగిందని, ఒక్క అనంతపురం జిల్లాలోనే 2.1 మీటర్ల మేర భూగర్భ జలాలు పెరిగాయని గణాంకాలతో సహా వివరించారు. అన్నమయ్య జిల్లాలో 'జలసిరి' కార్యక్రమం కింద ఒకే ఏడాదిలో 8 మీటర్ల భూగర్భ జలాలు పెంచిన విజయాన్ని ఉదాహరణగా చూపారు. వర్షాకాలం ముగిసేసరికి రాష్ట్రవ్యాప్తంగా భూగర్భ జలమట్టాన్ని 3 మీటర్ల లోపునకు తీసుకురాగలిగితే, కరవు అనే మాటే ఉండదని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

రాయలసీమను రత్నాల సీమగా మార్చడంలో భాగంగా ఈ ప్రాంతాన్ని ప్రపంచస్థాయి హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దే బృహత్ ప్రణాళికను చంద్రబాబు ఆవిష్కరించారు. రాబోయే ఆరేడు సంవత్సరాల్లో రూ.30 వేల కోట్ల ప్రభుత్వ పెట్టుబడి, రూ.70 వేల కోట్ల ప్రైవేట్ పెట్టుబడులతో మొత్తం లక్ష కోట్ల రూపాయలతో ఈ ప్రాజెక్టును అమలు చేస్తామని ప్రకటించారు. దీని ద్వారా ఉద్యాన పంటల విస్తీర్ణాన్ని గణనీయంగా పెంచి, ఉత్పత్తిని రెట్టింపు చేయడమే లక్ష్యమని తెలిపారు. "దేశంలో పండ్లు, కూరగాయల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ నంబర్ వన్ స్థానంలో ఉంటే, దానికి చిరునామా రాయలసీమ" అని ఆయన గర్వంగా ప్రకటించారు. మైక్రో ఇరిగేషన్‌కు 90 శాతం సబ్సిడీ ఇచ్చి ప్రోత్సహించడం వల్లే ఇది సాధ్యమైందని గుర్తుచేశారు.

# త్వరలోనే ఆదిలాబాద్‌కు విమానాశ్రయకు శంకుస్థాపన

**మొదటిపేజీ తరువాయి** – ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి శంకుస్థాపన చేసిన రేవంత్ రెడ్డి పిప్పిరిలో నిర్వహించిన బహిరంగ సభలో ప్రసంగించారు. వారు రాజకీయ ప్రత్యర్థులే తప్ప శత్రువులు కాదు : ఆదిలాబాద్ జిల్లా ప్రజలు అమాయకులే కాదు, నిరంకుశత్వంపై పోరాడినటువంటి వీరులు, కుమురంభీం లాంటి ఆదివాసీ వీరులు నిజాం నిరంకుశత్వంపై పోరాటం చేశారని రేవంత్ రెడ్డి అన్నారు. ఆదిలాబాద్ జిల్లాకు ఆధునిక విద్య, వైద్యం లాంటి సదుపాయాలు ఇంకా దక్కలేదని వివరించారు. ఎన్నో ఒత్తిళ్లు, బెదిరింపులు తట్టుకుని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పోరాడారని సీఎం తెలిపారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలను శత్రువులుగా చూసే ప్రభుత్వం తమది కాదని వివరించారు. గతంలో సీఎం వస్తుంటే ప్రతిపక్ష నేతలను అరెస్టులు, గృహనిర్బంధాలు చేశారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు లేకపోయినప్పటికీ, అన్ని నియోజకవర్గాలకు నిధులు ఇస్తున్నామని చెప్పారు. అభివృద్ధి పనుల కార్యక్రమానికి విపక్ష ఎమ్మెల్యేలను కూడా పిలిచామన్నారు. బీఆర్ఎస్, బీజేపీ నేతలు తమకు రాజకీయ ప్రత్యర్థులు మాత్రమే తప్ప శత్రువులు కాదని తెలిపారు. మండలాలు, జిల్లాల హద్దులు మార్చేది అప్పుడే : 2029 వరకు జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల హద్దులు మార్చవద్దని కేంద్రం చెప్పిందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కేంద్రం ఆంక్షలు ఎత్తివేయగానే ప్రజల ఆకాంక్షల మేరకు హద్దులు మారుస్తామని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం ఇప్పటికే రూ.5,400 కోట్లను పేదల ఖాతాల్లో జమచేశామన్న ఆయన సన్నబియ్యంతో పేదల కడుపు నింపాలనే ఆలోచన గత పాలకులకు వచ్చిందా? అని ప్రశ్నించారు. రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం ఇస్తున్న రాష్ట్రం దేశంలో మరొకటి లేదని అన్నారు. యువత మత్తుబాట వదిలి మైదానాల బాట పట్టాలని ప్రయత్నం చేస్తున్నట్లుగా తెలిపారు. ఆదాయం పెంచాలి, పేదలకు పంచాలి అనే ఆశయంతో తమ ప్రభుత్వం పని చేస్తోందని రేవంత్‌రెడ్డి అన్నారు. బాసర ఆలయం అభివృద్ధికి రూ.220 కోట్లు మంజూరు చేశామని ఆయన పేర్కొన్నారు. దేశంలోనే గొప్ప సరస్వతి ఆలయంగా బాసరను అభివృద్ధి చేస్తామన్నారు. గూడెం సత్యనారాయణ ఆలయాన్ని కూడా అభివృద్ధి చేస్తామన్నారు.

# దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు పెరగలేదు

**మొదటిపేజీ తరువాయి** – రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని అనుపమ్ మిశ్రా వెల్లడించారు. ఈ విషయంపై తాము రాష్ట్ర ప్రభుత్వాలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు, నిల్వల విషయంలో రాష్ట్రాలతో నిరంతరాయంగా సంప్రదింపులు జరిపేందుకు ఒక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

**'దేశంలో మూడు రెట్లు అధికంగా ఆహార నిల్వలు'**

ప్రస్తుత బఫర్ నిబంధనల కంటే మూడు రెట్లు అధికంగా దేశంలో ఆహార ధాన్యాల నిల్వలు ఉన్నాయని కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ శాఖ సంయుక్త కార్యదర్శి సి. శిఖ తెలిపారు. దేశంలో ప్రస్తుతం సుమారు 222 లక్షల మెట్రిక్ టన్నుల గోధుమలు, దాదాపు 380 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం నిల్వలు ఉన్నాయని వెల్లడించారు. దీంతో మొత్తం ఆహార నిల్వలు సుమారు 602 లక్షల మెట్రిక్ టన్నులకు చేరాయని పేర్కొన్నారు. ఈ నిల్వలు ప్రజా పంపిణీ వ్యవస్థ అవసరాలను, అలాగే ఏవైనా అత్యవసర పరిస్థితులు తలెత్తితే వాటిని తీర్చడానికి సరిపోతాయని వ్యాఖ్యానించారు. "ఇండోనేసియా, మలేసియా, రష్యా, ఉక్రెయిన్, అర్జెంటీనా, బ్రెజిల్ వంటి కీలక భాగస్వాముల నుంచి భారత్‌కు దిగుమతులు నిలకడగా కొనసాగుతున్నాయి. ఇది మొత్తం సరఫరా స్థిరత్వానికి దోహదపడుతోంది. ఆవాలు ఉత్పత్తి మెరుగుపడటం వల్ల, ముఖ్యంగా వంట నూనెల విభాగంలో దేశీయ లభ్యత కూడా బలపడింది." అని స్పష్టం చేశారు.

**రెండు రోజుల్లో 2 భారతీయ నౌకలు హర్మూజ్‌ను దాటాయి : ముకేశ్ మంగళ్**

పశ్చిమాసియా ప్రాంతంలోని భారతీయ నావికులందరూ సురక్షితంగా ఉన్నారని, అక్కడ సముద్ర కార్యకలాపాలు స్థిరంగా కొనసాగుతున్నాయని పోర్ట్స్, షిప్పింగ్ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి ముకేశ్ మంగళ్ వెల్లడించారు. గత 24 గంటల్లో భారత జెండా ఉన్న నౌకలకు సంబంధించి ఎలాంటి దుర్ఘటనలు జరగలేదని పేర్కొన్నారు. గత రెండు రోజుల్లో ఎల్‌పీజీని తీసుకువెళ్తున్న భారత జెండా కలిగిన రెండు నౌకలు గ్రీన్ సంఘ్వీ, గ్రీన్ ఆశా హర్మూజ్ జలసంధిని సురక్షితంగా దాటాయని తెలిపారు. పశ్చిమ పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో ప్రస్తుతం 16 భారత జెండా కలిగిన నౌకలు ఉన్నాయని, వాటిలో మొత్తం 433 మంది భారతీయ నావికులు ఉన్నారని చెప్పారు.

**ఎల్‌పీజీ దిగుమతుల్లో సవాళ్లు : సుజాత శర్మ**

రష్యా చమురును దిగుమతి చేసుకునేందుకు భారత్‌కు అమెరికా ఇచ్చిన గడువు ముగిసిపోయినప్పటికీ, భౌగోళిక రాజకీయ అవాంతరాలు ఉన్నప్పటికీ భారత్ స్థిరమైన ఇంధన లభ్యతను కొనసాగించగలిగిందని పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ తెలిపారు. అయితే ఎల్‌పీజీ దిగుమతులు, సహజ వాయువు సరఫరాలలో సవాళ్లు కొనసాగుతున్నాయని చెప్పారు. దేశం ముడి చమురు సేకరణ వ్యూహం పటిష్టంగా ఉందని అన్నారు. దేశంలో చమురు శుద్ధి కర్మాగారాలు పూర్తి స్థాయిలో పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. "ఎల్‌పీజీ విషయంలో పరిస్థితి మరింత సంక్లిష్టంగా ఉంది. దేశ ఎల్‌పీజీ దిగుమతుల్లో గణనీయమైన భాగం అంటే సుమారు 60 శాతం గతంలో ఒక నిర్దిష్ట ప్రాంతం నుంచి దిగుమతి అయ్యేది. ప్రస్తుతం ఆ ప్రాంతం భౌగోళిక రాజకీయ అస్థిరతతో ప్రభావితమైంది. దీంతో ఎల్‌పీజీ దిగుమతుల్లో తగ్గుదల కనిపిస్తోంది. ఇది కొంత ఆందోళన కలిగించే విషయం." అని సుజాత శర్మ అభిప్రాయపడ్డారు.

**ఇరాన్ నుంచి సేఫ్‌గా భారత్‌కు వచ్చిన 1777 మంది**

పశ్చిమాసియాలో యుద్ధం వేళ అర్మేనియా, అజర్‌బైజాన్‌ల మీదుగా ఇరాన్ నుంచి 1,777 మంది భారతీయులను స్వదేశానికి తీసుకొచ్చామని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ సోమవారం తెలిపింది. ఇరాన్, అర్మేనియా, అజర్‌బైజాన్ దేశాల అధికారుల సహకారంతో ఇది సాధ్యమైందని పేర్కొంది. టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయం ఇండియన్స్ తరలింపు ప్రయత్నాలను చురుకుగా సమన్వయం చేస్తోందని చెప్పింది. ఈ మేరకు విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడించారు.

# క్రూడాయిల్ ధరలను భారీగా పెంచిన సౌదీ అరేబియా

**మొదటిపేజీ తరువాయి** –

పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో, చమురు ధరలకు రెక్కలు వస్తున్నాయి. తాజాగా సౌదీ అరేబియా క్రూడాయిల్ ధరలను పెంచింది. మే నెలకు గాను బెంచ్ మార్క్ ధర కంటే 19.50 డాలర్ల అధిక ధరకు ఆసియా రిఫైనరీలకు విక్రయిస్తోంది. అమెరికా–ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధం నేపథ్యంలో హర్మూజ్ జలసంధిని ఇరాన్ మూసివేసింది. దీనితో అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు 50 శాతం కంటే ఎక్కువగా పెరిగాయి. పరిణామాలను ఎప్పటికప్పుడు గమనిస్తున్న సౌదీ అరేబియా, ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితులు కొనసాగే అవకాశాలు ఉండటంతో క్రూడ్ ధరలను పెంచింది. ఆసియా కొనుగోలుదారులకు సౌదీ ఆరామ్‌కో అధిక ధరకు విక్రయిస్తోందని బ్లూమ్‌బర్గ్ వార్తా కథనం పేర్కొంది. మే నెలలో చమురు ఉత్పత్తి కోటాను రోజుకు 2,06,000 బ్యారెళ్ల మేర పెంచడానికి చమురు ఎగుమతి దేశాల సమాఖ్య ఒపెక్–ప్లస్ దేశాలు అంగీకరించినట్లు తెలుస్తోంది. ప్రస్తుత యుద్ధ పరిస్థితుల్లో ఒపెక్ కీలక సభ్య దేశాలు చమురు ఉత్పత్తిని పెంచే పరిస్థితుల్లో లేవు. ఒపెక్ సభ్యదేశాలైన సౌదీ అరేబియా, యూఏఈ, కువైట్, ఇరాక్ నుంచి చమురు ఎగుమతులు నిలిచిపోయాయి. క్షిపణి, డ్రోన్ దాడుల వల్ల గల్ఫ్ ప్రాంతాల్లో కూడా మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి.




## యువత సరైన దిశలో నడిచేందుకు క్రీడలు దోహదపడతాయి

మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**రాయికల్ మండల ఏప్రిల్ 6(వార్త సంధ్య):** దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే దాగి ఉందని ఆ యువత సరైన దిశలో నడిపించాలంటే క్రీడలు అత్యంత అవసరమని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు.సోమవారం జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో ఏర్పాటు చేసిన ధ్రువ బాక్స్ క్రికెట్,ఇండోర్ షటిల్ కోర్టును ప్రారంభించి క్రీడా పోటీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు వెళ్లకుండా,విద్యార్థులు మొబైల్ ఫోన్లకు కు అలవాటు కాకుండా నిర్వాహకులు జీవన్ ఏర్పాటుచేసిన బాక్స్ క్రికెట్,షటిల్ క్రీడలు ఎంతో ఉపయోగపడతాయన్నారు.క్రీడలు కేవలం శారీరక దృఢత్వానికే కాదు, మానసిక ధైర్యం, క్రమశిక్షణ, జట్టు భావన, నాయకత్వ నైపుణ్యాలకు పునాది వేస్తాయి" అని పేర్కొన్నారు. మైదానంలో చెమటోడ్చే యువతే జీవితంలో విజయం సాధిస్తారని క్రీడల వైపు మళ్లిన యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండటమే కాదు, సమాజానికి ఆదర్శంగా నిలుస్తారన్నారు.క్రీడల్లో గెలుపు-ఓటములు సహజమని, కానీ క్రీడాస్ఫూర్తితో పోటీ పడటమే అసలైన విజయం అని యువతకు సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కట్కం రవీంధర్,మాజీ జెడ్పీ చైర్మన్ దావ వసంత, యాజమాన్యం అనుమండ్ల జీవన్, కట్కం కళ్యాణ్ ,మున్సిపల్ వైస్ చైర్మన్ తురగ సౌజన్య,కౌన్సిలర్లు రాకేష్, ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్, నాయకులు గోపి రాజారెడ్డి,మ్యాకల రమేష్,తురగ శ్రీధర్,మచ్చ శేఖర్,ఎలిగేటి అనిల్,బాపురపు నర్సయ్య ,బత్తిని చిన్న భూమయ్య,మున్ను,భూమేష్, కడకుంట్ల నరేష్, నాగరాజు, నవీన్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# కోహెడ పండ్ల మార్కెట్‌ను సందర్శించిన మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు.



**ఎల్బీనగర్ ప్రతినిధి, ఏప్రిల్ 6 (వార్త సంధ్య):** దళారుల దందా కోసం కోహెడ ఫ్రూట్ మార్కెట్ భూములను అమ్మేస్తారా రైతులకు ఉపయోగపడే 200 ఎకరాల కోహెడ మార్కెట్ భూమిపై రేవంత్ రెడ్డి కన్ను. 3 వేల కోట్ల విలువైన ఈ భూమిని అనుయాయులకు కట్టబెట్టే కుట్ర. కోహెడ పండ్ల మార్కెట్ సందర్శనలో కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్ రావు ధ్వజం.మార్కెట్ నిర్మాణానికి స్థలంతో పాటు రూ. 350 కోట్ల నిధులు సిద్ధంగా ఉన్నా పనులు ఎందుకు చేయడం లేదు.కోర్టు వివాదాల్లో ఉన్న 'దిల్' భూములను రైతుల మార్కెట్‌కు ప్రత్యామ్నాయంగా ఎలా ఇస్తారు..?కమీషన్ల కోసం వేలాది మంది రైతుల భూమిని ౧+××జ కి అప్పగించి తమ వాళ్లకు కట్టబెడతారా రేవంత్ రెడ్డి వెంటనే కోహెడలోనే ఫ్రూట్ మార్కెట్ పనులు ప్రారంభించకపోతే రైతుల పక్షాన పెద్ద ఎత్తున పోరాడుతాం ఈ కార్యక్రమంలో హరీష్ రావు తోపాటు పాటు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, ఎమ్మెల్యేలు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి బండారు లక్ష్మారెడ్డి, కాలేరు వెంకటేష్ తదితర నాయకులు పాల్గొనారు.మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ ఈరోజు ఇక్కడికి రాజకీయాల కోసం రాలేదు రైతుల కోసం వచ్చాను ఈ సమస్య బీఆర్ఎస్ పార్టీదో కాంగ్రెస్ పార్టీదో కాదు రైతుల సమస్య ఇది.ఏ ప్రభుత్వమైనా రైతుల కోసం పనిచేయాలని దళారుల కోసం కాదు నేను ఈ వేదిక నుండి సీఎం రేవంత్ రెడ్డిని, వ్యవసాయ శాఖ మంత్రికి కోరుతున్నా.. లక్షలాది మంది రైతుల కోసం ఆలోచించండి తప్ప నలుగురు ఐదుగురు దళారుల కోసం కాదు.గడ్డిఅన్నారం ఫ్రూట్ మార్కెట్లో ట్రాఫిక్ తగ్గించడానికి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇక్కడ 200 ఎకరాల్లో ఈ మార్కెట్



ను నిర్మించాలని ఆనాడు కెసిఆర్ గారి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. నేను మార్కెటింగ్ శాఖ మంత్రిగా ఉన్నపుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి నాతో కొట్లాడి రూ.10 కోట్లను ఫ్రూట్ మార్కెట్ కోసం చేసిన భూసేకరణలో భాగంగా ఇక్కడ రైతులకి ఇప్పించారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఇక్కడ ఫ్రూట్ మార్కెట్ కట్టాలనుకున్నాము 2020 సంవత్సరంలో జీవో 11 ద్వారా ఈ మార్కెట్ ను నోటిఫై చేశాం. జీవో 216 ప్రకారం రూ.350 కోట్ల డబ్బులను మార్కెట్ కోసం బ్యాంక్ అకౌంట్‌లో ఉంచాము..ఎలా కట్టాలని ప్లాన్ కూడా చేసాము రూ.1,000 కోట్లతో డీపీఆర్ తయారు చేసాము.ఫ్యూచర్ లో ఇక్కడే ఫ్లవర్ మార్కెట్ రావాలి, ఫిష్ మార్కెట్ రావాలని తీర్చిదిద్దాం. 100 ఏండ్లను దృష్టిలో పెట్టుకొని మార్కెట్ కు రూపకల్పన చేశాం. డబ్బులు రెడీ, భూమి రెడీ అంతా రెడీగా ఉంది కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పని ముందుకు తీసుకపోగా ఈ భూమిని అమ్మాలని చూస్తున్నది .ఈ భూమి దాదాపు 3 వేల కోట్ల విలువ ఉంది. ఈ భూమిని ౧+××జ కి ఇచ్చి తమ వాళ్లకు కట్టబెట్టాలని చూస్తున్నది. రోజు 25వేల నుండి 30 వేల రైతులకు ఉపయోగపడే వారి భవిష్యత్తు ముఖ్యమా ? నలుగురు ఐదుగురు వ్యాపారులు, దళారులు ముఖ్యమా .. రైతులు ముఖ్యమా వ్యాపారులు ముఖ్యమా.. ఇక్కడ భూములకు ప్రత్యామ్నాయంగా దిల్ భూముల్లో మార్కెట్ కట్టిస్తాం అంటున్నారు.ఆ దిల్ భూముల జోలికి వెళ్లొద్దని హైకోర్టు ఆదేశాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇన్వాల్వ్ ఉంది. ఎస్సీ రైతులు పంట పండిస్తున్నారు. అలాంటి భూమి ప్రత్యామ్నాయంగా ఇస్తామంటే ఎలా నమ్మాలి. రేవంత్ రెడ్డికి భూముల మీద కన్ను పడింది. ఎక్కడ భూములు ఉన్నా వాటిని అమ్మేయడమే పనిగా పెట్టుకున్నాడు. రేవంత్ రెడ్డి నువ్వు రైతుల పక్షాన ఉంటావా దళారుల పక్షాన ఉంటావా నీ కమీషన్ల కోస రైతుల భూములు కూడా వదిలిపెట్టవా రేవంత్ రెడ్డి కబ్జాలకు కాదేదీ అనర్హం అన్నట్లు మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఉన్న ఈ మార్కెట్ భూములపై కన్ను పడింది.. కూరగాయలు, పండ్లు పండించే రైతుల కోసం ఉన్న మార్కెట్ భూమిని అమ్మేస్తావా ఈ మార్కెట్ ను ఆపే కుట్ర జరుగుతున్నది. అంతర్జాతీయ స్థాయిలో ఇక్కడ మార్కెట్ వచ్చేదాకా బీఆర్ఎస్ కొట్లాడుతది. ఈ రాష్ట్రంలో ఇప్పటివరకు కోటి ఎకరాల భూమిని నిషేధిత భూముల్లో చేర్చారు.బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నా.. నిషేధిత భూముల్లో రైతుల భూములు చేర్చి రైతులను ఇబ్బంది పెట్టొద్దని కోరుతున్నాం. నేను వ్యవసాయ శాఖ మంత్రి కోరుతున్న స్వయంగా మీరు రైతు కాబట్టి ప్రభుత్వంతో కొట్లాడి ఇక్కడే మార్కెట్ను నిర్మించాలి. ఇక్కడ మార్కెట్ నిర్మించకపోతే ఎంత దూరమైనా పోరాడుతాం. రైతుల పక్షాన కొట్లాడుతాం

## ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి

: హైకోర్టు న్యాయమూర్తికి విద్యార్థుల పోస్టుకార్డుల విన్నపం



**వార్తా సంధ్య కూకట్‌పల్లి :** తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేసేలా ఆదేశాలివ్వాలని కోరుతూ స్టూడెంట్ ప్రొటెక్షన్ ఫోరం ఆధ్వర్యంలో సోమవారం వినూత్న నిరసన చేపట్టారు. జేఎన్టీయూలోని అంబేద్కర్ విగ్రహం వద్ద విద్యార్థి నేతలు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జువ్వాడి శ్రీదేవి గారికి పోస్టుకార్డులు పంపిస్తూ తమ గోడును వెళ్లబోసుకున్నారు.

**ముఖ్య అంశాలు:**

ఆర్థిక భారం: ఫీజులు విద్యార్థులే చెల్లించాలన్న తీర్పును సాకుగా చూపి కాలేజీ యాజమాన్యాలు తల్లిదండ్రులను వేధిస్తున్నాయని నేతలు జవ్వాజీ దిలీప్, రాహుల్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు.

**పేద విద్యార్థుల ఇక్కట్లు:** రెక్కాడితే గానీ డొక్కాడని నిరుపేద కుటుంబాల విద్యార్థులు లక్షల రూపాయల ఫీజులు చెల్లించలేక విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.

**ప్రభుత్వ బాధ్యత:** బకాయిల చెల్లింపులో జాప్యం చేస్తున్న విద్యాశాఖ అధికారులను, ప్రభుత్వాన్ని బాధ్యులను చేస్తూ, తక్షణమే నిధులు విడుదలయ్యేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాగర్ నాయక్, రాజ్ కుమార్, రుత్విక్, ధనుంజయ్ సహా పలువురు విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లిలో ఘనంగా బీజేపీ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**వార్తా సంధ్య కూకట్‌పల్లి:** భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కూకట్‌పల్లి నియోజకవర్గంలోని పలు డివిజన్లలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని, పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలకు, నాయకులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం:

ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ.. దేశం కోసం, ధర్మం కోసం, సమాజంలోని చివరి వ్యక్తి సంక్షేమం కోసం ఏర్పాటైన భారతీయ జనతా పార్టీ నిరంతరం ప్రజల కోసమే పనిచేస్తోందని కొనియాడారు. 46 ఏళ్ల ప్రయాణంలో పార్టీ సేవ, సిద్ధాంతం, అభివృద్ధి, జాతీయత అనే నాలుగు మూలస్తంభాలపై నిలబడి, నేడు ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించిందని పేర్కొన్నారు.

కార్యకర్తలే పార్టీకి బలం:

ప్రజల ఆశలు, భవిష్యత్తుకు తమ పార్టీ ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని, పార్టీ భావజాలాన్ని గ్రామస్థాయి నుంచి నగరాల వరకు తీసుకెళ్లడంలో ప్రతి కార్యకర్త పాత్ర అమూల్యమని ఆయన అన్నారు. కార్యకర్తలు ప్రజల మధ్య ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, బీజేపీ సిద్ధాంతాలను సామాన్యులకు చేరేలా మరింత బలంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి నాయకులు, వివిధ డివిజన్ల అధ్యక్షులు మరియు భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## దుబ్బాకలో విషాద కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకురాలు





**దుబ్బాక ప్రతినిధి ఏప్రిల్ 06(వార్త సంధ్య ) :** దుబ్బాక మున్సిపాలిటీ మూడో వార్డు పరిధిలో విషాద ఘటన చోటుచేసుకుంది. కాపురబోయిన నర్సింలు గారి పెద్ద కుమారుడు అభిలాష్ రెండు సంవత్సరాల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో బ్రెయిన్ డెడ్ కావడం కుటుంబాన్ని తీవ్రంగా కలిచివేసింది.ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి ధైర్యం చెప్పారు. ఇలాంటి క్లిష్ట సమయంలో పార్టీ తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మూడో వార్డు కౌన్సిలర్ కంకణాల ఎల్లవ్వ, బిఆర్ఎస్ పార్టీ 3వ వార్డు అధ్యక్షులు కంకణాల దేవయ్య, బేక్కంటి లతా, బాసిరెడ్డి పద్మ, ఆకుల కల్పన, ఆకుల సంతోష్, ఆకుల సుధాకర్, మార్పడి రేఖ, కంకణాల ఎల్లం, పరశురామ్, మహేందర్ గౌడ్, దుబ్బ రాజా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవి తాపం నుండి విముక్తి: కె.పి.హెచ్.బి లో మజ్జిగ పంపిణీ




**వార్తా సంధ్య కూకట్‌పల్లి :** ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు పలువురు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. ఇందులో భాగంగా నేడు కేపీహెచ్‌బీ టెంపుల్ బస్ స్టాప్ వద్ద ఉన్న ౧ఖణఖ్ చలివేంద్రం దగ్గర కాంగ్రెస్ పార్టీ నాయకులు మోటేపల్లి రంగ మోహన్ సౌజన్యంతో బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మోటేపల్లి రంగ మోహన్ మాట్లాడుతూ.. సమాజ సేవ అనేది కేవలం ప్రజలకు దగ్గరయ్యే మార్గం మాత్రమే కాదని, ఎండ తీవ్రతతో అల్లాడుతున్న బాటసారులకు ఉపశమనం కలిగించడం వల్ల కలిగే తృప్తి వెలకట్టలేనిదని పేర్కొన్నారు. వేసవి కాలంలో సామాజిక బాధ్యతగా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వారియర్ పిడికిటి గోపాల్ చౌదరి, తుమ్మల మోహన్ కుమార్, వెంకట్, వీరబాబు, అరవింద్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మజ్జిగ సేవించిన బాటసారులు నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదుదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ డా.సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ఐపియస్.



**అచ్చంపేట ప్రతినిధి, ఏప్రిల్ 6 (వార్త సంధ్య):** సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి 08 ఫిర్యాదులను స్వీకరించారు.ఆ ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ గారు స్వయంగా మాట్లాడి,వారి సమస్యలను అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది.జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తామని,జిల్లా ప్రజలు నిర్భయంగా, స్వేచ్ఛగా ప్రజావాణి కార్యక్రమ సేవల్ని వినియోగించుకోవాలని, పోలీసులు ప్రజలకు మరింత చేరువయ్యేలా శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని జిల్లా ఎస్పీ తెలియజేశారు.

## దుబ్బాకలో గర్భిణీలకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ





**దుబ్బాక ప్రతినిధి ఏప్రిల్ 6 (వార్త సంధ్య ) :** దుబ్బాక మున్సిపాలిటీ 3వ వార్డు పరిధిలో "మా ఇంటి మహాలక్ష్మి -- కార్తీక అక్క శ్రీమంతం కానుక" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని టీమ్ కార్తిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ గర్భిణీ స్త్రీలకు చీర సార్లతో పాటు న్యూట్రిషన్ కిట్లను అందజేశారు. 3వ వార్డు అధ్యక్షుడు కంకణాల దేవయ్య కుమార్తె కంకణాల సుచిత్రకు ప్రత్యేకంగా న్యూట్రిషన్ కిట్ అందజేశారు. గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా ఉండేందుకు, ప్రసవ సమయంలో తల్లికి బలం కలగేందుకు, తల్లి--బిడ్డ క్షేమంగా ఉండాలని ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కంకణాల ఎల్లవ్వతో పాటు బేక్కంటి లత, బాసిరెడ్డి పద్మ, ఆకుల కల్పన, ఆకుల సంతోష్, ఆకుల సుధాకర్, మార్పడి రేఖ, ఒగ్గు భైరవ, కంకణాల ఎల్లం, పరశురామ్, మహేందర్ గౌడ్, దుబ్బరాజా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు

: ముఖ్య అతిథిగా పాల్గొన్న బండి రమేష్



**వార్తా సంధ్య కూకట్‌పల్లి :** కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు కండ్లకోయలోని నిమ్మల కన్వెన్షన్‌లో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ మరియు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి రమేష్, హరివర్ధన్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన ప్రజా సేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మరియు కూకట్‌పల్లి నియోజకవర్గాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొని హరివర్ధన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. కన్వెన్షన్ హాల్ మొత్తం కాంగ్రెస్ కార్యకర్తల సందడితో కోలాహలంగా మారింది.

## కోడూరు గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**తిరువూరు, ఏప్రిల్ 06(వార్త సంధ్య):-ఎన్టీఆర్ జిల్లా,తిరువూరు నియోజకవర్గం.** ఎ కొండూరు మండలం,కోడూరు గ్రామం మేయిన్ రోడ్డు నందు అట్టడుగు వర్గాల అభ్యున్నతి, అణగారిన ప్రజల



సమాన హక్కుల కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం మర్చిపోలేనిది స్వాతంత్ర్య సమరయోధుడిగా, ఉపప్రధానిగా దేశసేవకు అంకితమైన ఆయన జీవితం స్ఫూర్తిదాయకం.బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా పూలమాలలు వేసి కోదురు గ్రామం సెంటర్ నందు జయంతి వేడుకలు, టి.డి.పి నాయకులు ఘనంగా నిర్వహిశీచారు.ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మల్లాదికృపనాధం, మల్లాది.శ్రీనివాసరావు ,కోట.యేసు,మట్టగుంజ. జమలయ్య,మల్లాది. రవీంద్ర,వెల్పుల. పిచ్చియ్య ,కాకటి.నరేష్,మల్లాది.యేసోబు,జాల. వెంకటేశ్వరరావు, బండి.శ్రీనివాసరావు,డి. అధినారాయణ,రాయల వెంకయ్య తధితరులు పాల్గొన్నారు.

## మా ఇంటి మహాలక్ష్మి కార్యక్రమంలో గర్భిణీకి న్యూట్రిషన్ కిట్ పంపిణీ





**దుబ్బాక ప్రతినిధి ఏప్రిల్ 06(వార్త సంధ్య ) :** దుబ్బాక మున్సిపాలిటీ 3వ వార్డు పరిధిలో "మా ఇంటి మహాలక్ష్మి -- కార్తీక అక్క శ్రీమంతం కానుక" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని టీమ్ కార్తిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ ఆకుల హరిచందన అనే గర్భిణీ స్త్రీకి చీర సార్లతో కూడిన న్యూట్రిషన్ కిట్‌ను అందజేశారు. గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా ఉండాలని, ప్రసవ సమయంలో తల్లి బిడ్డలు క్షేమంగా ఉండాలని లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డు కౌన్సిలర్ కంకణాల ఎల్లవ్వ, బీఆర్ఎస్ పార్టీ వార్డు అధ్యక్షుడు కంకణాల దేవయ్య, బేక్కంటి లత, బాసిరెడ్డి పద్మ, ఆకుల కల్పన, ఆకుల సంతోష్, ఆకుల సుధాకర్, మార్పడి రేఖ, ఒగ్గు భైరవ, కంకణాల ఎల్లం, పరశురామ్, మహేందర్ గౌడ్, దుబ్బరాజా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ జిల్లా 320-ఱ ఆధ్వర్యములో ఉచితముగా వీల్ చైర్స్ అందచేత



**హయత్ నగర్ వార్త సంధ్య ప్రతినిధి,ఏప్రిల్ 06:** లయన్స్ క్లబ్ జిల్లా 320-ఱ ఆధ్వర్యములో జీవనది ఫౌండేషన్ చైర్మన్ ఇంటి లక్ష్మి దుర్గ మరియు అడ్వకేట్ శివ సిఫార్స్ మేరకు రెండు వీల్ చైర్స్ ఉచితముగా అందచేత. అవసరంన్న వారికి లయన్స్ క్లబ్ కొత్తపేట మరియు జీవనది ఫౌండేషన్ అన్ని వేళల ముందు ఉంటుందని లయన్ డాక్టర్ బి.విజయ్ రంగా జిల్లా సెక్రటరీ స్వచ్ భారత్ పత్రిక ముఖంగా తెలియపరిచారు.

## వారాధి సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గురు పేద అమ్మాయిలకు ఆర్థిక సహాయం

**హయత్ నగర్ వార్త సంధ్య ప్రతినిధి, ఏప్రిల్ 06:** ముగ్గురు పేద విద్యార్థినులు అమ్మాయిలకు వారాధి సేవా ఫౌండేషన్ ఆధ్వర్యం లో ఏప్రిల్ 5న ముగ్గురు అమ్మాయి లకు సహాయం అందజేయడం జరిగింది. సమాజ సేవా దృక్పథం తో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కరుణ కళ్యాణ్ గ్రూప్ సభ్యులు మరియు దుర్గ , ప్రసన్న సహకారం అందించారు. ఈ సందర్భంగా వారాధి సేవా ఫౌండేషన్ అధ్యక్షురాలు హేమలత రెడ్డి సహకరించిన దాతలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో జీవనది ఫౌండేషన్ అధ్యక్షురాలు ఇంటి లక్ష్మీ దుర్గ , లయన్ విజయ రంగ పాల్గొని అమ్మాయిలను ఆశీర్వదించారు. సమాజంలో సేవా కార్యక్రమాలకు అందరూ ముందుకు రావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

## ప్రభుత్వానికి వ్యతిరేకంగా హూక్కా సెంటర్ నడుపుతున్న వ్యక్తులను అరెస్ట్ చేసిన వనస్థలిపురం పోలీసులు




**హయత్ నగర్ వార్త సంధ్య ప్రతినిధి,ఏప్రిల్ 06:** సోమవారం సుబ్బయ్య గారి హోటల్ ప్రక్కన చిల్లాక్స్ కేఫ్ ఆగమయ్య నగర్ నందు కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా, చట్ట విరుద్ధంగా హూక్కా సెంటర్ నడుపుతున్నారు అని సమాచారం రాగా ఎస్.హెచ్.ఓ వనస్థలిపురం ఆధ్వర్యం లో అట్టి హూక్కా సెంటర్ పై రైడ్ చేయగా అట్టి హూక్కా సెంటర్ నందు హూక్కా త్రాగుతున్న వారిని, కేఫ్ ఓనర్ ని అదుపులో తీసుకొన్నాము మరియు హూక్కా సెంటర్ నందు ఉన్న వస్తువులను సీజ్ చేయడం జరిగింది, తదుపరి వారిని విచారణ నిమిత్తం పోలీసు స్టేషన్ తీసుకోవచ్చినారు. ఇట్టి విషయం పై ఎస్.హెచ్.ఓ వనస్థలిపురం కేసు నమోదు చేసి,దర్యాప్తు చేస్తున్నారు.

## అత్యవసర సమయంలో విధి నిర్వహణలో ఉండి రక్తదానం చేసి ప్రాణాలు కాపాడి మానవత్వం చాటుకున్న సెక్టార్-2 ఎస్ ఐ కే. రాజు.




**తిరువూరు, ఏప్రిల్ 06(వార్త సంధ్య):- ఎన్టీఆర్ జిల్లా,తిరువూరు నియోజకవర్గం :**తిరువూరు బొమ్మ సెంటర్లో గల వనజ హాస్పిటల్ నందు తిరువూరు పట్టణ పరిధిలోని 11వ వార్డు చింతల కాలనీ కి చెందిన నాయకుల బుజ్జి కుమార్తె తోట నాగేశ్వరి (ప్రెగ్నెంట్ లేడీ) డెలివరీ సర్జరీ నిమిత్తం అత్యవసరంగా ఏ పాజిటివ్ బ్లడ్ గ్రూప్ అవసరం కాగా తిరువూరు హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ మద్దిబోయిన నరేష్ (తిరువూరు సమైక్య ప్రెస్ క్లబ్ అధ్యక్షులు) ని ఫోన్లో సంప్రదించారు..వెంటనే స్పందించిన నరేష్ గ్రూపు సభ్యులైన సెక్టార్ టు ఎస్సై కే. రాజుకి తెలపగా విధి నిర్వహణలో ఉండి వెంటనే స్పందించి క్షణాల వ్యవధిలో హాస్పిటల్ వచ్చి బ్లడ్ డొనేట్ చెసారు.ఈ కార్యక్రమంలో హాస్పటల్ డాక్టర్ వనజ, హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ అధ్యక్షులు మద్దిబోయిన నరేష్, సెక్రటరీ బి.వి.ఆర్ ,గ్రూపు సభ్యులు మర్సకట్ల శ్రావణ్ కుమార్ (ఐశ్వర్య రైస్ షాప్), కామెడీ స్టార్ ఫజల్ భాయ్, కంచపోగు గోపాలకృష్ణ, సుర ఫణి (గీతా యూనివర్సిటీ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ ప్రోగ్రామ్ అడ్వైజర్), ల్యాబ్ టెక్నీషియన్స్ కిట్టు, కొప్పుల గౌతమ్, మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు. సర్జరీ డెలివరీ నిమిత్తం తెలపగా అత్యవసర సమయంలో విధి నిర్వహణలో ఉండి వెంటనే స్పందించి క్షణాల వ్యవధిలో హాస్పిటల్ కి వచ్చి బ్లడ్ డొనేట్ చేసిన ఎస్సై రాజుకి హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ అధ్యక్షులు నరేష్, నాగేశ్వరి కుటుంబ సభ్యులు మరియు హాస్పిటల్ డాక్టర్ వనజ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## కార్యకర్తలు అందరికీ భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు - మొద్దు లచ్చి రెడ్డి



**హయత్ నగర్ వార్త సంధ్య ప్రతినిధి,ఏప్రిల్ 06:** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని బి.యన్.రెడ్డి నగర్ చౌరస్తా, ఎస్.కె.డి నగర్ చౌరస్తాలో రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి మరియు బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి మరియు డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రావు తో కలిసి పార్టీ జెండాను ఎగురవేసి కార్యకర్తలందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పీఎం సూర్యాఘర్ పథకం సమీక్షా సమావేశం...



**తిరువూరు, ఏప్రిల్ 06(వార్త సంధ్య):- ఎన్టీఆర్ జిల్లా,తిరువూరు నియోజకవర్గం :** పీఎం సూర్యాఘర్ పథకం కింద ఎస్సీ, ఎస్టీ వినియోగ దారులకు సూర్య ఫలకాల గ్రిడ్ అను సంధానంపై ఎమ్మెల్యే కొలికపుడి శ్రీనివాస రావు కార్యాలయం నందు సమీక్షా సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద మరియు మధ్య తరగతి కుటుంబాలకు విద్యుత్ ఖర్చును తగ్గించడంతో పాటు పునరుత్పాదక శక్తి వినియోగాన్ని పెంపొందించడమే ఈ పథక లక్ష్యమని తెలిపారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు ఈ పథకం ద్వారా ఆర్థికంగా లాభపడేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చాలని సూచించారు.నాలుగు మండలాల్లో ఈ పథకాన్ని సమర్థవం తంగా అమలు చేసే విధంగా ప్రణాళిక రూపొందించి, అర్హులైన లబ్ధిదారులను గుర్తించి త్వరితగతిన ప్రయోజనాలు అందించాలన్నారు. ప్రతి ఇంటికి సౌర విద్యుత్ అందేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు.అలాగే, సబ్సిడీ వివరాలు, దరఖాస్తు విధానం, సాంకేతిక సహాయం వంటి అంశాలను గ్రామ స్థాయిలో స్పష్టంగా తెలియజేసి ప్రజలను ప్రోత్సహించాలని తెలిపారు. పథకం అమలులో ఎటువంటి ఆలస్యం లేకుండా సమన్వయంతో పనిచేయాలని అధికారు లను కోరారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, సంబంధిత విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## నాగోల్ చెరువును పరిశీలించిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**హయత్ నగర్ వార్త సంధ్య ప్రతినిధి, ఏప్రిల్ 06:** ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లలో దోమలు విపరీతంగా పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ,పలు అనారోగ్య సమస్యల బారిన పడుతున్న నేపథ్యంలో ప్రజల పక్షాన నేనున్నానని మన ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి దోమలపై యుద్ధం కార్యక్రమాన్ని చేపట్టిన నేపథ్యంలో స్థానిక భారస నాయకులచే కలిసి నాగోల్ చెరువును పరిశీలించడం జరిగింది.అట్టి చెరువులో గతంలో పేరుకుపోయిన గుర్రపుడెక్క ఆకును పూర్తి స్థాయిలో తొలగించడం జరిగింది.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి కి చుట్టుపక్కల కాలనీవాసులు ధన్యవాదాలు తెలిపారు.అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మార్చి 13వ తేదీన నియోజకవర్గ పరిధిలోని మాన్సూరాబాద్ డివిజన్‌లోని పెద్ద చెరువు,హయత్‌నగర్ డివిజన్‌లోని కుమ్మరికుంట చెరువు,నాగోల్ చెరువుల్లో పేరుకుపోయిన గుఱ్ఱపుడెక్క ఆకును పరిశీలించడం జరిగింది అని అక్కడ ఉన్న వాకర్లు ఇక్కడికి వాకింగ్‌కు రావాలంటే దోమల వల్ల ఎక్కడ విషజ్వరాలు వస్తాయో అని భయపడుతున్నామని తెలిపారు.దోమల ప్రభావం వల్ల చాలామంది ఉదయం మరియు సాయంత్రం పూట వాకింగ్‌కు రావడానికి జంకుతున్నారని చెప్పారు.అలాగే ఇళ్లలో ఉన్న చిన్నా పెద్దలు రోగాల బారిన పడుతున్నామని వాపోయారు. సుధీర్ రెడ్డి అధికారులచే మాట్లాడి చెరువుల్లో పేరుకుపోయిన గుర్రపుడెక్క ఆకును తొలగించి దోమల నుండి ప్రజలకు విముక్తి కలిగించాలని కోరిన నేపథ్యంలో పనులు ప్రారంభం చేయడం జరిగింది అని తెలిపారు.గత భారస ప్రభుత్వంలో ప్రజా సమస్యలపై చిత్తశుద్ధితో,ముందుచూపుతో ఆలోచించి నియోజకవర్గ పరిధిలోని చెరువుల్లో గుఱ్ఱపుడెక్క ఆకు పేరుకుపోకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు.కాలనీవాసుల సౌలభ్యం కోసం దోమల నివారణకు డ్రోన్ల సహాయంతో ప్రయోగాత్మక పరీక్షలు నిర్వహించి సఫలీకృతం చేశామని చెప్పారు.అలాగే చెరువుల్లో దోమల వల్ల ఉత్పన్నమయ్యే లార్వాను అరికట్టడానికి వందలాది గంబూజియా జాతికి చెందిన చేప పిల్లలను వదిలి లార్వాను నిర్మూలించామని తెలిపారు.డ్రోన్ పరిజ్ఞానం ద్వారా చెరువు మధ్యలోకి వెళ్లలేని ప్రాంతాల్లో కూడా మందులు పిచికారీ చేయడం జరిగిందని గుర్తు చేశారు.ఇప్పటికయినా ఇట్టి ప్రభుత్వం ప్రజా ఆరోగ్య సమస్యలపై మరింత దృష్టి సారించాలని కోరారు.అలాగే కాలనీలలో ఫాగింగ్ లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో నా పిలుపుతో పలువురు భారస నాయకులు తమ సొంత నిధులతో ఫాగింగ్ యంత్రాలను కొనుగోలు చేసి స్ప్రే చేయిస్తున్నారు.ఇప్పటికీ రాత్రిపూట నిరవధికంగా ఫాగింగ్ కొనసాగుతోంది.కావున ప్రభుత్వం కూడా మరిన్ని ఫాగింగ్ యంత్రాలు కొనుగోలు చేసి దోమల బెడద నుంచి ప్రజలను కాపాడాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో సీనియర్ భారస నాయకులు ఆనంతుల రాజారెడ్డి,డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు చిరంజీవి,చెరుకు ప్రశాంత్ గౌడ్,సీతారాములు,పోచంపల్లి రాజేందర్ రెడ్డి,గుత్తా భాస్కర్ రెడ్డి,మురళి మరియు చుట్టుపక్కల బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## పరిపూర్ణ ఆశ్రమాన్ని సందర్శించిన ఉయ్యూరు చెన్నారెడ్డి దంపతులు.

**తిరువూరు, ఏప్రిల్ 06(వార్త సంధ్య):- ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం :** తిరువూరు పట్టణంలోని బైపాస్ రోడ్డులో సూర్య రెస్టారెంట్ పక్కన ఉన్న పరిపూర్ణ బాలల ఆశ్రమం ఒక హృదయాన్ని హత్తుకునే సందర్భానికి సాక్ష్యమైంది.తమ పెండ్లి రోజు అనే వ్యక్తిగత ఆనందాన్ని కేవలం కుటుంబం లోనే కాకుండా, సమాజంతో పంచు కోవాలనే గొప్ప ఆలోచనతో డాక్టర్ ఉయ్యూరు చెన్నారెడ్డి,నళిని కుటుంబ సమేతంగా ఆశ్రమాన్ని సందర్శించారు.ఆశ్రమంలో అడుగు పెట్టిన క్షణం నుంచే చిన్నారుల అమా యకపు నవ్వులు, వారి ఆత్మీయ స్వాగతం ఆ దంపతుల మనసులను హత్తుకుంది. కొద్దిసేపు వారితో కలిసి నవ్వుతూ, మాట్లాడు కుంటూ గడిపిన ఆ క్షణాలు కేవలం సందర్శనగా కాకుండా, ఒక అనుబంధంగా మారాయి.

చిన్నారుల యోగక్షేమాలను తెలుసుకుంటూ, వారి భవిష్యత్తు పట్ల ఆప్యాయతతో ప్రశ్నలు అడిగిన తీరు వారి మానవతా హృదయాన్ని ప్రతిబింబించింది.ఆశ్రమానికి. అవ సరమైన అంశాల పై తెలుసుకుని, వెంటనే తమ వంతు సహాయంగా నగదు విరాళం అందించడం ద్వారా వారు చూపించిన దాతృత్వం నిజంగా అభినందనీయం.

తమ పెండ్లి రోజును ఇలాగే సేవా కార్యక్రమంతో జరుపుకోవడం ద్వారా వారు సమాజా నికి ఒక గొప్ప సందేశం




ఇచ్చారు సంతోషం పంచుకుంటేనే అది మరింత విలువైనదవుతుంది అని చిన్నారులు సంతోషంతో వారికి పెండ్లి రోజు శుభా కాంక్షలు తెలియజేయడం, వారి కళ్లలో మెరిసిన ఆనందం ఆ దంపతులకు జీవితాంతం గుర్తుండిపోయే బహుమతిగా నిలిచింది.ఈ సందర్శన కేవలం ఒక కార్యక్రమం కాదు మానవత్వం, ప్రేమ, బాధ్యత అనే మూడు విలువలు కలిసిన ఒక అందమైన ఉదాహరణ.ఆశ్రమ నిర్వాహకులు సిరికొండ నాగేశ్వరరావు, వరలక్ష్మి లు హృదయపూర్వకంగా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, ఇలాంటి సేవాభావం మరెందరికో స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు.

## మాన వత్వానికి నిలువెత్తు నిదర్శనం "టీమ్ మేము సైతం".

**తిరువూరు, ఏప్రిల్ 06(వార్త సంధ్య):- ఎన్టీఆర్ జిల్లా,తిరువూరు నియోజకవర్గం :** సమాజంలో సేవాభావం ఇంకా సజీవంగానే ఉందని నిరూపిస్తూ, తిరువూరు పట్టణంలో హృదయాలను కదిలించే సేవా కార్యక్రమం చోటుచేసుకుంది. తెలుగుదేశం పార్టీ నాయకులు మల్లిపెద్ది సతీష్ చంద్ర (టింకు) మరియు ఆయన చిన్ననాటి మిత్ర బృందం ఆధ్వర్యంలో "టీం మేము సైతం" సభ్యులు, ఇటీవల అనారోగ్యంతో బాధపడి చికిత్స పొందిన తరువాత ఇళ్లలో విశ్రాంతి తీసుకుంటున్న నిరుపేద కుటుంబాలకు తోడుగా నిలిచారు. పట్టణంలోని 10, 11 వార్డుల్లో పర్యటించిన ఈ బృందం,



మేము సైతం
Supporting Humanity

అవసరమైన బియ్యం, నిత్యవసర సరుకులు అందజేస్తూ వారి కష్టకాలంలో అండగా నిలిచింది. కేవలం సహాయం చేయడమే కాదు, ఆ కుటుంబాలకు ధైర్యం చెప్పి "మీరు ఒంటరిగా లేరు" అనే నమ్మకాన్ని కల్పించడం ఈ కార్యక్రమానికి ప్రత్యేకతగా నిలిచింది.అలాగే చింతలకాలనీకి చెందిన కోట స్వామి శిరీష దంపతుల చిన్నారి కుమార్తె ధనిష్క రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం స్థానికులను తీవ్ర విషాదంలో ముంచింది. ఈ విషాద సమయంలో మల్లిపెద్ది సతీష్ చంద్ర మరియు బృందం కుటుంబ సభ్యులను పరామర్శించి, చిన్నారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం రూ.10,000 నగదు అందజేస్తూ తమ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి మాటల్లో కనిపించిన



ఓదార్పు, బాధిత కుటుంబానికి కొంత ధైర్యాన్ని ఇచ్చింది. ఇక గ్రంధసిరి అక్కమ్మ, ఎక్కిరాల కృష్ణ ఆంజనేయులు, చాపలమడుగు సురేష్, నాయకుల పెద్ద నరసమ్మ, పల్లెపోగు భాస్కరరావు కుటుంబాలను కూడా పరామర్శించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని, అవసరమైన నిత్యవసర వస్తువులు అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న కార్యకర్తలు, జనసేన పార్టీ నాయకులు పాల్గొని సేవా కార్యక్రమానికి మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, "మన సమాజంలో ప్రతి ఒక్కరూ తమకు సాధ్యమైనంత సేవ చేయాలి. కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలవడం మన మానవత్వానికి నిజమైన అర్థం" అని పేర్కొన్నారు.

## విద్యను వ్యాపారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

: తెలంగాణ రాజ్యాధికార పార్టీ విమర్శలు

కార్పొరేట్ స్కూల్ ప్రారంభోత్సవానికి సీఎం హాజరు కావడం సిగ్గుచేటు

- బొంగు వెంకటేష్ గౌడ్

**ఎల్బీనగర్ / రంగారెడ్డి జిల్లా ప్రతినిధి వార్త సంధ్య :** విద్యను వ్యాపారంగా మార్చి లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలను ప్రోత్సహిస్తున్నదే కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గ ఇంచార్జి, రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్ గౌడ్ తీవ్ర విమర్శలు చేశారు. ఇబ్రహీంపట్నం ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఏవిఎన్ లేక్ ఫీల్డ్ గ్లోబల్ స్కూల్ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి హోదాలో హాజరుకావడం సిగ్గుమాలిన చర్య అని ఆయన పేర్కొన్నారు. ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, విద్యను సేవగా కాకుండా వ్యాపారంగా మార్చి భారీ ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సింది పోయి వాటి ప్రారంభోత్సవాలకు ముఖ్యమంత్రి స్వయంగా హాజరవడం ప్రజలకు తప్పు సంకేతాలు ఇస్తోందని విమర్శించారు. ఎల్కేజీ స్థాయిలోనే లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలను నియంత్రించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యా రంగాన్ని నిర్లక్ష్యం చేసిందని విమర్శిస్తూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యాశాఖను తన ఆధీనంలో ఉంచుకుని విద్యా వ్యవస్థను బలోపేతం చేయకుండా కార్పొరేట్ విద్యకు ప్రోత్సాహం అందిస్తున్నదని ఆరోపించారు. "ఇంటర్నేషనల్, గ్లోబల్, ఎక్సెల్, ప్రీమియం, ఇంటిగ్రేటెడ్" వంటి పేర్లతో కొత్తగా ఏర్పడుతున్న కార్పొరేట్ పాఠశాలలను నియంత్రించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన పేర్కొన్నారు. ఒకవైపు ప్రభుత్వ పాఠశాలల్లో చదవాలని ప్రజలకు సూచిస్తూ, మరోవైపు భారీ ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్



విద్యాసంస్థల కార్యక్రమాలకు ముఖ్యమంత్రి హాజరవడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని ఆయన విమర్శించారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి కుటుంబానికి సంబంధించిన విద్యాసంస్థ కార్యక్రమానికి ప్రభుత్వ అధినేత హాజరుకావడం రాజకీయ ప్రయోజనాల కోసమేనని ఆరోపించారు. ప్రజాపాలన ప్రభుత్వమని చెప్పుకుంటూ ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం రెండు సంవత్సరాలుగా విద్యాశాఖపై సమగ్ర సమీక్ష కూడా నిర్వహించలేదని బొంగు వెంకటేష్ గౌడ్ అన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల నియంత్రణపై స్పష్టమైన విధానం తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. కార్పొరేట్ విద్య పేరిట జరుగుతున్న ఫీజుల దోపిడీని తెలంగాణ రాజ్యాధికార పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, విద్యార్థులు మరియు తల్లిదండ్రులపై ఆర్థిక భారం తగ్గించే చర్యలు ప్రభుత్వం వెంటనే చేపట్టాలని ఆయన కోరా

# విస్తరణ మరిచారు 'కష్టాలు' మిగిల్చారు

**విజయవాడ వాసులను వేధిస్తున్న ట్రాఫిక్ సమస్యలు**

**నగరంలో పెరిగిన వాహనాల రద్దీతో తప్పని తిప్పలు**

**నిలిచిన బెంజిసర్కిల్, కానూరు విస్తరణ పనులు**

**సమస్యగా ఒక్కోచోట ఒక్కోలా రహదారి విస్తీర్ణం**

**విస్తరణ పూర్తయితే తీరనున్న ట్రాఫిక్ సమస్యలు**



బెజవాడ వాసులు పద్మవ్యూహం నుంచైనా భయటపడగ లరేమోగాని ట్రాఫిక్ కష్టాల నుంచి బయటపడలేకపోతున్నారు. పెరిగిన జనాభా, ఇతర ప్రాంతాల నుంచి నిత్యం నగరానికి వచ్చే వాహనాలతో భారీగా ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. బెంజిసర్కిల్ నుంచి కానూరు వరకు 3 కిలోమీటర్ల మేర చీఎ-65 జాతీయ రహదారి విస్తరణ ప్రాజెక్టు పట్టాలెక్కి 9 ఏళ్లయినా అతిగతీ లేదు. ఈ విస్తరణ పూర్తయితే ట్రాఫిక్ సమస్య కొంత తీరుతుంది. స్థానిక ప్రజాప్రతినిధులు, ఎవీజ అధికారుల నిర్లక్ష్యం, సమన్వయ లోపంతో ప్రజలకు కష్టాలు తప్పడం లేదు.

**నిత్యం రద్దీగా వాణిజ్య ప్రాంతం :** విజయవాడ వాసులు ట్రాఫిక్ సమస్యతో నరకయాతన అనుభవిస్తున్నారు. బెంజి సర్కిల్ నుంచి ఆటోనగర్ బస్టాండ్ వరకు రహదారిని 120 అడుగులకు విస్తరించాలని మాస్టర్ ప్లాన్ రూపొందించారు. వాణిజ్య ప్రాంతం నిత్యం రద్దీగా ఉండటంతో భూసేకరణ కష్టమైంది. దీంతో 100 అడుగులకు విస్తరించాలని నిర్ణయించారు. అనుకున్నట్లే బెంజి సర్కిల్ నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకు 8ఏళ్ల కిందటే రహదారి విస్తరణ జరిగింది. కానీ ఆటోనగర్ నుంచి బస్టాండ్ వరకు విస్తరణ పనులు ముందుకు సాగలేదు. ఈ రహదారిని కానూరు వరకు విస్తరించాల్సి ఉండగా, రహదారి విస్తీర్ణం ఒక్కోచోట ఒక్కోలా ఉంది. ఎన్టీఆర్ సర్కిల్ దగ్గర 90అడుగులు ఉంటే పటమట సెంటర్ వద్ద 50అడుగులు, హైస్కూల్ చౌరస్తా వద్ద 60 అడుగులు, ఆటోనగర్ వద్ద 70 అడుగులు ఇలా ఓ తీరుతెన్ను లేకుండా ఉంది.

**ఎప్పటికి పట్టాలెక్కాలి? :** గత టీడీపీ హయాంలో ఈ విస్తరణ పనులు ప్రారంభించగా తర్వాత వచ్చిన వైఎస్సార్సీపీ పనులను గాలికొదిలేసింది. మళ్లీ కూటమి ప్రభుత్వం వచ్చాక 4 నెలలు హడావుడి చేసి వదిలేసింది. ప్రస్తుతం ఈ విస్తరణతో పనేముంది, నేరుగా గంగూరు వరకు పైవంతెన వేస్తామని నాయకులు చెబుతున్నారు. అయితే ఆ ప్రాజెక్టు ఎప్పటికి పట్టాలెక్కాలి? ఎప్పుడు పూర్తవ్వాలి? అప్పటి వరకూ ఈ నరకం అనుభవించాల్సేందేనా అని నగరవాసులు ఆందోళన చెందుతున్నారు. మరోవైపు ఇప్పటిదాకా విస్తరణ కోసం చేసిందంతా వృథాయేనా అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

**1:4 విధానంలో పరిహారం :** విస్తరణ రహదారికి ఇరువైపులా 226 భవనాలు ఉన్నాయి. 132 మంది స్థలాలిస్తామని తొలుత అంగీకరించారు. వీరందరికీ ఎవీజ ఆధ్వర్యంలో ఎణ= బాండ్లను 1:4 విధానంలో పరిహారంగా అందజేశారు. 24మంది కోర్టుకెళ్లగా వారిలో చాలా మంది ఉపసంహరించుకున్నారు. ప్రస్తుతం వారిలోనూ 90శాతం మంది స్థలాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారు. కానీ వారిని సమన్వయ పరిచి ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లే నాథుడే కరవయ్యాడు. రహదారిని విస్తరించి, ఇరువైపులా డ్రెయిన్లు, ఇతర పనులు చేపట్టేందుకు చీనాూ× గతంలోనే అంగీకరించింది. అయితే ఎవీజ భూసేకరణ చేసి ఇవ్వాల్సి ఉండగా, ఆర్ అండ్ బీ ఆ భవనాలకు విలువను నిర్ణయించాల్సి ఉంది.

# ఫ్రిజ్ పేలి ఇద్దరి మృతి

**చనిపోయిన వ్యక్తితో ఉన్న ఆ మహిళ ఎవరు?**

**నిర్మల్ జిల్లా కేంద్రంలోని మహాలక్ష్మివాడలో విషాదం**

**విద్యుదాఘాతం కారణంగా ఫ్రిజ్ పేలి ఇద్దరు దుర్మరణం**

**కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు**



మారుతున్న కాలానికి అనుగుణంగా రిఫ్రిజిరేటర్ల వినియోగం భారీగా పెరిగింది. ఇక ఎండాకాలంలో మరింత డిమాండ్ ఉంటుంది. విద్యుత్తు గృహోపరికణాల నిర్వహణ సరైన పద్ధతిలో లేకపోవడంతో రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో తరచుగా అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయి. అంతే కాదు మరికొన్ని ఘటనల్లో ఓ వైపు అగ్ని ప్రమాదంతో ఆస్తి నష్టం, మరో వైపు ప్రాణ నష్టం సంభవిస్తున్నాయి. అలానే ఇక్కడ ఓ ఇంట్లో విద్యుదాఘాతం కారణంగా ఇంట్లోని ఫ్రిజ్ పేలి ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు.స్థానికుల కథనం ప్రకారం : నిర్మల్ జిల్లా కేంద్రంలోని బంగల్‌పేట్ శివారులో ఉన్న మహాలక్ష్మివాడలో కాల్వగడ్డ ప్రాంతానికి చెందిన విజయ్అక్కడే స్థానికంలో పెట్రోల్ బంకులో వర్క్ చేస్తుంటాడు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఇటీవల ఓ కుమార్తెకు వివాహం జరిగింది. విజయ్ తన ఆర్థిక అవసరాల కోసం సొంతిల్లు విక్రయించి అద్దె ఇంట్లో ఉంటున్నారు. అయితే ఈ నేపథ్యంలో మహాలక్ష్మివాడలోని రెండు పడక గదుల ఇళ్లకు తగిన ఓ బ్లాక్‌లో ఇంటిని తీసుకున్నారు. ఆ కొత్త రూమ్ కొద్దికొద్దిగా సామగ్రి సర్దుకుంటున్నారు.

**కూలర్ గాలి కారణంగా ఇద్దరు మృతి :** మరో రెండు రోజుల్లో అద్దె ఇంటి నుంచి అక్కడకు సామన్లు మార్చే ప్రయత్నంలో ఉన్నారు. ఈ క్రమంలో శనివారం అర్ధరాత్రి సమయంలో అనుకోకుండా ఇంట్లో అగ్నిప్రమాదం జరగడంతో వారి ఆశలను అక్కడే సమాధి చేసింది. ఈ ప్రమాదం జరిగింది చూస్తుంటే ఇంట్లోని ఫిజ్ పేలినట్లు తెలుస్తోంది. ఈ ప్రమాద సమయంలో ఇంట్లో కూలర్ నడుస్తుండగా ఆ గాలి కారణంగా మంటలు రుమంతా విస్తరించాయి. ఆ గదిలో అప్పటికే నిద్రమత్తులో ఉన్న విజయ్‌తో పాటు మరో మహిళ తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితికి చేరుకున్నారు. వెంటనే బాధితులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా అప్పటికే పరిస్థితి విషమించి ఇద్దరూ మృత్యువాతపడ్డారు.

**భార్య, కుమార్తెకు తప్పిన ప్రమాదం :** ఈ సంఘటన సమయంలో మృతుడి భార్య, కుమార్తె అద్దె ఇంట్లోనే ఉండటంతో వారికి ప్రమాదం తప్పింది. ఇక ప్రమాదంలో మృతిచెందిన మహిళ ఎవరు, అక్కడ ఎందుకున్నారు అనే విషయాలపై పోలీసులకు ఎలాంటి స్పష్టత లేదు. విజయ్ ఫోన్‌కాల్స్ లిస్ట్ ఆధారంగా పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని పంచనామా నిర్వహించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. మృతురాలి ఎడమచేతిపై లలిత, సాయిలు, బాలాజీ అని పచ్చబొట్టు ఉందని ఆమె గురించి ఎవరికైనా ఆచూకీ తెలిసిన వారు పట్టణ పోలీసులను మొబైల్ 8712659511, 8712659512 నంబర్‌కి సంప్రదించాలని కోరారు. ప్రస్తుతం మృతదేహాన్ని మార్చురీలో భద్రపర్చినట్లు తెలిపారు.

# గ్రూప్స్ ఉద్యోగాల్లో ఎంతమంది చేరారు?

**మిగిలిన పోస్టులు తదుపరి**

**నోటిఫికేషన్‌లో సర్దుబాటు!**

**గ్రూప్స్ అభ్యర్థులపై వివరాలు సేకరిస్తున్న ప్రభుత్వం**

**మిగిలిపోయిన పోస్టులు తదుపరి ప్రకటనల్లో సర్దుబాటు**

**గ్రూప్-1 నియామకాలపై జోక్యం చేసుకునేందుకు సుప్రీంకోర్టు నిరాకరణ**

రాష్ట్రంలో గ్రూప్ పోస్టుల కోసం ఎంపికైన అభ్యర్థుల్లో ఎంతమంది తమ ఉద్యోగాల్లో చేరారనే విషయాన్ని తెలుసుకునేందుకు ప్రభుత్వం విచారణ చేపట్టింది. ఎంపికైన అభ్యర్థులు తమ నియామక అందిన తర్వాత నిర్ణీత గడువులోగా తమ పోస్టుల్లో చేరారా? లేదా అనే వివరాలను అందించాలని ప్రభుత్వం వివిధ ప్రభుత్వ శాఖలను ఆదేశించింది. ఇప్పటివరకు నియమితులైన పోస్టుల్లో అభ్యర్థులు చేరని పక్షంలో, ఖాళీగా మిగిలిన పోస్టుల వివరాలను ఆయా విభాగాలు సాధారణ పరిపాలన, ఆర్థిక శాఖలకు అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంతేకాకుండా ఇలా ఖాళీగా ఉన్నవాటిని తదుపరి ఉద్యోగ నియామక ప్రకటనలలో వాటిని చేర్చాలని నిర్ణయించారు.

**పత్యామ్నయ ఉద్యోగాలు రావడంతో రిజెక్ట్ :** ఇప్పటివరకు గ్రూప్-1 పోస్టుల నియామక ప్రక్రియ పూర్తయింది. గ్రూప్-2 కింద 783 పోస్టులు, గ్రూప్-3 లో 1,365 పోస్టులు, గ్రూప్-4 లో 8,180 పోస్టులు భర్తీ చేసింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉద్యోగం పొందిన అభ్యర్థి 60 రోజుల లోపు విధుల్లో చేరాల్సి ఉంటుంది. లేదంటే ఉద్యోగం వద్దనుకున్నట్లు ప్రభుత్వం భావించి క్యారీ ఫార్వర్డ్ చేస్తుంది. అభ్యర్థి గడువు పొడిగింపును కోరితే అనుమతి ఇస్తుంది. విధుల్లో చేరడానికి కనీస గడువు నెలలు ముగిసిన తర్వాత వారికి కేటాయించిన పోస్టుల్లో చేరని అభ్యర్థుల వివరాలను ప్రభుత్వం ప్రస్తుతం సేకరిస్తోంది. మరో చోట ప్రత్యామ్నయ ఉద్యోగాలు రావడంతో ఈ పోస్టులను రిజెక్ట్ చేయడం వంటివి జరుగుతుంటాయి. ఈ విధంగా ఖాళీగా మిగిలిన పోస్టులకు సంబంధిత శాఖకు సమాచారాన్నిసేకరిస్తోంది. గ్రూప్ -1 పోస్టులకు కొన్ని విభాగాల్లో ఉద్యోగాలకు ఎంపికైన కొందరు అభ్యర్థులు అప్పటికే మంచి జీతంతో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలను పొంది ఉన్నారని గుర్తించారు.

**పిటిషన్లను కొట్టివేసిన సుప్రీంకోర్టు :** తెలంగాణ గ్రూప్-1 నియామకాలపై జోక్యం చేసుకునేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఉద్యోగ నియామక ప్రక్రియలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ పలువురు వ్యక్తులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఎంపిక ప్రక్రియ, మూల్యాంకనంలో లోపాలు ఉన్నాయని కోరుతూ నోటిఫికేషన్‌ను రద్దు చేసి తిరిగి కొత్తగా పరీక్షలు నిర్వహించాలని సుప్రీంకోర్టును ఆదేశించాలని కోరారు. అభ్యర్థులు వాదనలు వినిపించే అవకాశం ఇవ్వకుండానే హైకోర్టు తీర్పు ఇచ్చిందని పిటిషనర్‌లో పేర్కొన్నారు. ఆ వాదనల తర్వాత జస్టిస్ విక్రమ్ నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకోవడానికి నిరాకరించింది. దీంతో పిటిషన్‌ను కొట్టివేసింది.

**తీర్పును స్వాగతించిన సీఎం :** గతంలో గ్రూప్-1 నియామకాలకు సంబంధించి హైకోర్టు తీర్పును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వాగతించారు. ఈ మేరకు సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ ఎన్ని కుట్రలు పన్నినా న్యాయ పోరాటంలో చివరికి తామే విజయం సాధిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగాలకు ఎంపికైన 563 మంది గ్రూప్ -1 అభ్యర్థులకు అభినందనలు పేర్కొన్నారు.

**టీజీపీఎస్సీ ఉద్యోగులు, సిబ్బందికి అభినందనలు :** ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన వెంటనే కొన్ని నెలల వ్యవధిలోనే నోటిఫికేషన్లు జారీ చేసి, పరీక్షలు నిర్వహించి నియామక పత్రాలను అందజేసిందని తెలిపారు. ఈ నియామకాలను అడ్డుకోవాలని కొన్ని దుష్ట శక్తుల కుట్రలను తిప్పికొట్టి రాష్ట్ర పునర్నిర్మాణంలో కీలక పాత్ర పోషించేలా యువతను భాగస్వాములను చేశామని పేర్కొన్నారు. గ్రూప్-1 అధికారులుగా విజయం పొందిన అభ్యర్థులకు సీఎం రేవంత్‌రెడ్డి మరోసారి అభినందనలు తెలిపారు. ప్రభుత్వ ఆలోచనలు, సంకల్పానికి అనుగుణంగా టీజీపీఎస్సీ వ్యవస్థను ప్రక్షాళన చేసినట్టు సీఎం ప్రత్యేకంగా ప్రస్తావించారు. అంతేకాదు నిరుద్యోగ యువతలో ఈ వ్యవస్థ పట్ల ఎలాంటి విశ్వాసాన్ని పునరుద్ధరించి. ఈ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా పూర్తి చేసిన టీజీపీఎస్సీ ఛైర్మన్, ఉద్యోగులు, సిబ్బందికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందనలు తెలిపారు.

# దేశంలోనే తొలిసారి.. బేగంపేట ఎయిర్‌పోర్ట్ రన్‌వే కింద 6 లేన్ల అండర్‌పాస్!


**బేగంపేట ఎయిర్‌పోర్ట్ రన్‌వే కింద సొరంగ మార్గం**

**నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ప్రభుత్వ ప్రణాళిక**

**అనుమతుల కోసం ఏఏఐ పరిశీలనలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదన**

**6 లేన్ల రహదారిగా నిర్మాణం.. రెండేళ్లలో పూర్తి చేసే యోచన**

**యూపీలోని వారణాసిలోనూ ఇదే తరహా ప్రాజెక్టు నిర్మాణం**



హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఒక వినూత్న ప్రతిపాదనతో ముందుకెళ్తోంది. బేగంపేట విమానాశ్రయం రన్‌వే కింద 600 మీటర్ల పొడవైన ఆరు లేన్ల అండర్‌పాస్ సొరంగం నిర్మించేందుకు సన్నాహాలు చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం పంపిన ఈ ప్రతిపాదన ప్రస్తుతం ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) పరిశీలనలో ఉంది. మరో రెండు వారాల్లో దీనికి అనుమతులు లభించే అవకాశం ఉందని హెచ్‌ఎండీఏ అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.నగరంలోని ప్యారడైజ్ నుంచి సుచిత్ర జంక్షన్ వరకు నిర్మిస్తున్న 5.5 కిలోమీటర్ల కారిడార్‌లో భాగంగా ఈ సొరంగ మార్గాన్ని ప్లాన్ చేశారు. ముఖ్యంగా తాడ్‌బండ్ వద్ద ఉన్న ఒక మలుపు రహదారి విస్తరణకు అడ్డంకిగా మారింది. ఈ సమస్యను అధిగమించేందుకు రన్‌వే కింద నుంచి సొరంగం నిర్మించాలని అధికారులు నిర్ణయించారు. దీనికి సంబంధించిన డిజైన్లను నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్‌ఏఐ), ఏఏఐ బృందాలు సంయుక్తంగా సమీక్షిస్తున్నాయి.దేశంలోనే తొలిసారిగా నగర ట్రాఫిక్ కోసం విమానాశ్రయం కింద భూగర్భ మార్గాన్ని నిర్మిస్తున్నట్లు గత నెలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి త్వరలోనే అనుమతి ఇస్తామని ఏఏఐ ఛైర్మన్, హెచ్‌ఎండీఏ కమిషనర్‌కు హామీ ఇచ్చినట్లు సమాచారం. మొత్తం ప్రాజెక్టు రెండేళ్లలో పూర్తవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.ఇదే తరహాలో ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి అంతర్జాతీయ విమానాశ్రయం కింద కూడా ఒక అండర్‌పాస్‌ను నిర్మిస్తున్నారు. అయితే, తెలంగాణ తర్వాతే యూపీ ప్రభుత్వం దరఖాస్తు చేసుకున్నప్పటికీ, బీజేపీ పాలిత రాష్ట్రానికే ముందుగా అనుమతులు లభించాయని హెచ్‌ఎండీఏ వర్గాలు పేర్కొంటున్నాయి.

# 'ఒక ఎంపీని అరెస్టుచేసే ప్రక్రియను ఎందుకు వీడియో తీయలేదు'

**ఐపీఎస్ సునీల్ నాయక్‌పై ప్రశ్నల వర్షం**

**మహిళా పోలీస్ స్టేషన్లో సునీల్ నాయక్‌ను 4 గంటల పాటు విచారించించిట్లు సమాచారం**

**17 ప్రశ్నలు సంధించిన విజయనగరం ఎస్పీ దామోదర్**



శాసనసభ ఉపసభాపతి, నరసాపురం మాజీ ఎంపీ రఘురామ కృష్ణరాజును గత ప్రభుత్వంలో సీఐడీ కస్టడీలో చిత్రహింసలకు గురి చేసిన కేసులో నిందితులపై విజయనగరంలో విచారణ కొనసాగింది. అప్పటి సీఐడీ డీఐజీ, బిహార్ కేడర్ ఐపీఎస్ సునీల్ నాయక్ ఆదివారం వచ్చారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం మహిళా పోలీస్ స్టేషన్లో 4 గంటల పాటు సునీల్ నాయక్‌ను విజయనగరం ఎస్పీ దామోదర్ విచారించి 17 ప్రశ్నలు సంధించారు. రఘురామను అప్పటి సీఐడీ ఏఎస్పీ విజయ్ పాల్ విచారిస్తుండగా అక్కడికి మీరెందుకు వెళ్లారని ప్రశ్నించారు. దీనిపై నాయక్ మౌనం దాల్చినట్లు తెలిసింది.

**ఆనాటి పరిణామాలపై ప్రశ్నలు:** ఒక ఎంపీని అరెస్టుచేసే ప్రక్రియను ఎందుకు వీడియో తీయలేదు. నిబంధనలు ఎందుకు పాటించలేదని ప్రశ్నించారు. గుండె శస్త్రచికిత్స చేసుకున్న వ్యక్తిని వైద్యుడి పర్యవేక్షణ లేకుండా హైదరాబాద్ నుంచి గుంటూరు తరలించడంతో పాటు ఆ రోజు పరిణామాలపై పలు ప్రశ్నలు వేసినట్లు తెలిసింది. సునీల్ నాయక్ దేనికీ సూటిగా బదులివ్వలేదని తెలుస్తోంది. రఘురామ రచ్చబండలో చేసిన వ్యాఖ్యలు, వాటి వీడియో క్లిప్పింగ్లపై ఫోరెన్సిక్ పరీక్షలు చేయించకుండానే అవి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నాయని ఎలా నిర్ధారణకు వచ్చారు?

**ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ:** డిప్యుటేషన్ పై ఏపీకి వచ్చిన మీరు ఇలాంటి పనులతో కొందరి మెప్పు పొంది ఇక్కడే ఉండిపోవాలని ఆశించారా? అని అడగ్గా అలాంటిదేమీ లేదని చెప్పినట్లు తెలిసింది. రౌడీషీటర్ బోరుగడ్డ అనిల్ కుమార్ మాటలను ఎలా విశ్వాసంలోకి తీసుకొని ఈ కేసులో సాక్ష్యంగా పరిగణించారని అడగ్గా ఆయన రాతపూర్వకంగా అందించినప్పుడు పరిగణనలోకి తీసుకోవాల్సి వచ్చిందని బదులిచ్చినట్లు తెలిసింది. ప్రస్తుతం తన ఆరోగ్యం బాగాలేదని సునీల్ నాయక్ చెప్పినట్లు సమాచారం. మరో వారం రోజుల్లో విచారణకు హాజరుకానున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఏపీ హైకోర్టులో సునీల్ నాయక్ వేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ పై ఇవాళ విచారణ జరగనుంది.

**పిలిచినపుడు విచారణకు హాజరుకావాలి :** దర్యాప్తు అధికారి పిలిచినపుడు విచారణకు హాజరుకావాలని ఐపీఎస్ అధికారి సునీల్ నాయక్‌కు ఇప్పటికే హైకోర్టు ఆదేశించింది. రఘురామ కృష్ణంరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో నిందితుడు సునీల్ నాయక్ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటీషన్ విచారణార్హతపై న్యాయస్థానం విచారణ జరిపింది.ఇరువురి వాదనలు విన్న న్యాయస్థానం తదుపరి విచారణను ఏప్రిల్ 6వ తేదీకి వాయిదా వేసింది. ఆరోజున తగిన ఉత్తర్వులిస్తామని ఈ సందర్భంగా తెలిపింది. ఆన్‌లైన్ ద్వారా విచారణకు హాజరయ్యేందుకు అనుమతించాలని కోరిన సునీల్ నాయక్ అభ్యర్ధనను కోర్టు తిరస్కరించింది. కేసులో నిందితుడిగా ఉన్న వ్యక్తికి వెసులుబాటు ఇవ్వలేమని స్పష్టం చేసింది. ఇలాంటి వాటికి అనుమతిస్తే రేపటి రోజున జైలు శిక్షను కూడా ఇంట్లో ఉండి ఆన్‌లైన్ ద్వారా అనుభవిస్తామనే ప్రమాదం ఉందని వ్యాఖ్యానించింది. సునీల్ నాయక్ వేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ పై ఇవాళ విచారణ జరగనుంది.

RNI TGTEL/25/A5065

# రోజ్‌మేరీతో ఇన్ని లాభాలా

## ఆరోగ్యానికి బూస్ట్, జుట్టు, చర్మం అందం రెట్టింపు





సెలబ్రిటీల మెరిసే చర్మం రహస్యం బయటపడింది. ఈ నూనెను ఉపయోగించడం వల్ల మీ చర్మం కూడా ప్రకాశవంతంగా ఉంటుంది. చాలా మంది బాలీవుడ్ నటీమణులు రోజ్మేరీ ఆయిల్ ను ఉపయోగిస్తారని తెలిసింది. తద్వారా ఎంత మేకప్ వేసుకున్నా వారి చర్మం ఎల్లప్పుడూ తాజాగా, స్పష్టంగా ఉంటుందని చెబుతున్నారు. మీరు రోజ్మేరీ నూనెను మీ ముఖం మీద, మీ జుట్టుకు కూడా ఉపయోగించవచ్చు అంటున్నారు బ్యూటీషియన్లు. రోజ్మేరి ఆయిల్ ఉపయోగాలేంటో ఇక్కడ తెలుసుకుందాం... ఈ ఆయిల్ జుట్టు వృద్ధికి సహాయం చేస్తుంది. వెంట్రుకల మొదల నుంచి.. ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఈ ఆయిల్ని రోజు స్ప్రే లాగా ముందర చుట్టు దగ్గర స్ప్రే చేసుకోవడం ద్వారా.. జుట్టు రాలే సమస్య తగ్గుతుంది. ఈ ఆయిల్.. జుట్టుకు నిగారింపు, బలాన్ని ఇస్తుంది. రోజ్ మేరీ ఆయిల్‌ను కొబ్బరినూనెలో కలిపి వారానికి 3 సార్లు తలకి మసాజ్ చేసుకోవచ్చు. 30 నిమిషాల తర్వాత షాంపూ చేయాలి. లేదంటే స్ప్రే లాగా రోజు కొద్దిగా స్ప్రే చేసుకోవచ్చు. ఈ ఆయిల్ జుట్టు వృద్ధికి సహాయం చేస్తుంది. వెంట్రుకల మొదల నుంచి.. ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఈ ఆయిల్ని రోజు స్ప్రే లాగా ముందర చుట్టు దగ్గర స్ప్రే చేసుకోవడం ద్వారా.. జుట్టు రాలే సమస్య తగ్గుతుంది. ఈ ఆయిల్.. జుట్టుకు నిగారింపు, బలాన్ని ఇస్తుంది. రోజ్ మేరీ ఆయిల్‌ను కొబ్బరినూనెలో కలిపి వారానికి 3 సార్లు తలకి మసాజ్ చేసుకోవచ్చు. 30 నిమిషాల తర్వాత షాంపూ చేయాలి. లేదంటే స్ప్రే లాగా రోజు కొద్దిగా స్ప్రే చేసుకోవచ్చు.

**1 / 5**

రోజ్మేరీ నూనెలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చర్మాన్ని కాలుష్యం, దుమ్ము నుండి రక్షిస్తాయి. ఇవి ముఖంపై గీతలు, మచ్చలను దూరం చేస్తాయి. మీ ముఖం మీద మొటిమలు ఉంటే రోజ్మేరీ ఆయిల్ మీకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది మీ ముఖ రంధ్రాలను శుభ్రపరుస్తుంది. ముఖం మీద మొటిమలను నివారిస్తుంది. రోజ్మేరీ నూనెలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చర్మాన్ని కాలుష్యం, దుమ్ము నుండి రక్షిస్తాయి. ఇవి ముఖంపై గీతలు, మచ్చలను దూరం చేస్తాయి. మీ ముఖం మీద మొటిమలు ఉంటే రోజ్మేరీ ఆయిల్ మీకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది మీ ముఖ రంధ్రాలను శుభ్రపరుస్తుంది. ముఖం మీద మొటిమలను నివారిస్తుంది.

**2 / 5**

ఇది మీ ముఖంపై ఉన్న రంధ్రాలను తగ్గిస్తుంది. ఇది మీ చర్మాన్ని పరిపూర్ణంగా ఉంచుతుంది. రోజ్మేరీ నూనెలో కళ్ళ కింద వాపు, నల్లటి వలయాలను తగ్గించే లక్షణాలు ఉన్నాయి. మీ చర్మాన్ని మృదువుగా చేస్తాయి. ఇందులో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు చర్మంలో ఎరుపును తగ్గించి చర్మాన్ని రక్షిస్తాయి. ఇది మీ ముఖంపై ఉన్న రంధ్రాలను తగ్గిస్తుంది. ఇది మీ చర్మాన్ని పరిపూర్ణంగా ఉంచుతుంది. రోజ్మేరీ నూనెలో కళ్ళ కింద వాపు, నల్లటి వలయాలను తగ్గించే లక్షణాలు ఉన్నాయి. మీ చర్మాన్ని మృదువుగా చేస్తాయి. ఇందులో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు చర్మంలో ఎరుపును తగ్గించి చర్మాన్ని రక్షిస్తాయి.

**3 / 5**

ఇది ఇతర దీర్ఘకాలిక దుర్వాసనను తొలగించే యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. రోజ్మేరీ మొక్క మెదడు ఆరోగ్యానికి మంచిది. దీని వాడకం జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. చురుకుదనం, తెలివితేటలు, మంచి కంటి చూపును ప్రోత్సహిస్తుంది. ఇది ఇతర దీర్ఘకాలిక దుర్వాసనను తొలగించే యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. రోజ్మేరీ మొక్క మెదడు ఆరోగ్యానికి మంచిది. దీని వాడకం జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. చురుకుదనం, తెలివితేటలు, మంచి కంటి చూపును ప్రోత్సహిస్తుంది.

4 / 5

రోజ్మేరీని ఉపయోగించడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. ఇది ఆందోళన లేదా ఒత్తిడి హార్మోన్ల అసమతుల్యతతో బాధపడేవారికి ప్రయోజనకరంగా ఉంటుంది. రోజ్మేరీ నూనెలో యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. ఇవి జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. జుట్టు రాలడాన్ని నివారిస్తాయి. ఇది తల చర్మం దురద, మంట లేదా ఎరుపుదనాన్ని కూడా తగ్గిస్తుంది. ఇది తలలో రక్త ప్రసరణను ప్రోత్సహిస్తుంది, తద్వారా జుట్టు బలంగా మారుతుంది. రోజ్మేరీని ఉపయోగించడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. ఇది ఆందోళన లేదా ఒత్తిడి హార్మోన్ల అసమతుల్యతతో బాధపడేవారికి ప్రయోజనకరంగా ఉంటుంది. రోజ్మేరీ నూనెలో యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. ఇవి జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. జుట్టు రాలడాన్ని నివారిస్తాయి. ఇది తల చర్మం దురద, మంట లేదా ఎరుపుదనాన్ని కూడా తగ్గిస్తుంది. ఇది తలలో రక్త ప్రసరణను ప్రోత్సహిస్తుంది, తద్వారా జుట్టు బలంగా మారుతుంది



# ఉదయాన్నే ఈ 3 లక్షణాలు కనిపిస్తున్నాయా..?

## వామ్మో.. పెను ప్రమాదంలో పడుతున్నట్లే..

మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడటం అనేది ఒక సాధారణ సమస్య.. అయితే దాని లక్షణాలు చాలా బాధాకరంగా ఉంటాయి. మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడితే, నడుము దిగువ భాగంలో లేదా పొత్తికడుపులో తీవ్రమైన నొప్పి, మూత్రంలో మంట, అవరోధం, వాంతులు, వికారం మొదలైన లక్షణాలు కనిపిస్తాయి. అదే సమయంలో, దాని కొన్ని లక్షణాలు ఉదయం కూడా కనిపిస్తాయి, వీటిని పొరపాటున కూడా విస్మరించకూడదు. శరీరంలోని ముఖ్యమైన అవయవాల్లో.. మూత్రపిండాలు (కిడ్నీలు) ఒకటి.. ఇవి ముఖ్యమైన విధులను నిర్వహిస్తాయి.. రక్తాన్ని ఫిల్టర్ చేయడం ద్వారా శరీరం నుండి విషాన్ని తొలగించడంలో మూత్రపిండాలు సహాయపడతాయి. కానీ కొన్నిసార్లు కొన్ని రసాయనాలు పేరుకుపోవడం వల్ల, చిన్న స్ఫటికాలు ఏర్పడటం.. అంటే మూత్రపిండాలలో రాళ్లు ఏర్పడటం ప్రారంభిస్తాయి.. ఇది చాలా తీవ్రమైన సమస్యలను కలిగిస్తుంది. మూత్రపిండాలలో రాయి ఉన్నప్పుడు, దాని లక్షణాలు మన శరీరంపై కనిపిస్తాయి. ముఖ్యంగా ఉదయం, మన శరీరం మూత్రపిండాల్లో రాళ్లకు సంబంధించిన అనేక లక్షణాలను చూపుతుంది. అయితే.. మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడితే.. ఉదయం పూట కొన్ని లక్షణాలు కనిపిస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఉదయాన్నే ఎక్కువగా కనిపించే 3 లక్షణాల గురించి ఇప్పుడు తెలుసుకోండి..


**ఉదయం నిద్ర లేచినప్పుడు తీవ్రమైన వెన్ను నొప్పి లేదా నడుము నొప్పి..**

మూత్రపిండాల్లో రాళ్లకు అత్యంత సాధారణమైన.. ప్రారంభ లక్షణం నడుము లేదా వీపులో అకస్మాత్తుగా తీవ్రమైన నొప్పి. సాధారణంగా ఈ నొప్పి ఒక వైపు, కుడి లేదా ఎడమ వైపు ఎక్కువగా ఉంటుంది.. కొన్నిసార్లు ఇది కడుపు నుంచి తొడల వరకు వ్యాపిస్తుంది. ఉదయం నిద్ర లేచిన వెంటనే ఈ నొప్పి ఎక్కువగా అనిపిస్తుంది, ఎందుకంటే ఉదయం శరీరం చాలా సేపు ఒకే స్థితిలో ఉంటుంది.. మూత్రాశయం నిండి ఉంటుంది. మూత్రపిండాల్లో రాళ్ల నొప్పి చాలా తీవ్రంగా ఉంటుంది. ఎంతగా అంటే ఆ వ్యక్తికి త్వరగా ఉపశమనం లభించదు..

**ఉదయం మూత్ర విసర్జనలో మంట లేదా అవరోధం**

మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడితే, ఉదయం మూత్ర విసర్జనలో మంట లేదా అవరోధం అనిపించవచ్చు. మూత్రపిండాల్లో రాయి మూత్ర నాళంలో ఇరుక్కుపోయినప్పుడు ఇది జరుగుతుంది. దీనివల్ల మూత్ర విసర్జన చేస్తున్నప్పుడు తీవ్రమైన మంట, అడపాదడపా మూత్ర విసర్జన లేదా మూత్రాశయాన్ని పూర్తిగా ఖాళీ చేయలేకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అటువంటి పరిస్థితిలో, కొన్నిసార్లు మూత్రంలో స్వల్ప రక్తం లేదా దుర్వాసన రావచ్చు. దీనివల్ల ఇన్ఫెక్షన్ కూడా రావచ్చు. మీరు రోజూ ఇలాంటి సమస్యను ఎదుర్కొంటుంటే, వెంటనే వైద్యుడిని సంప్రదించండి.

**వికారం లేదా వాంతులు వచ్చినట్లు అనిపించడం**




ఉదయం, కిడ్నీలో రాళ్ల కారణంగా వికారం లేదా వాంతులు వచ్చినట్లు అనిపించవచ్చు. కిడ్నీలో రాళ్లు శరీర డీటాక్స్ వ్యవస్థను ప్రభావితం చేస్తాయి.. దీని కారణంగా ఉదయం నిద్రలేచిన వెంటనే వాంతులు లేదా వికారం అనిపిస్తుంది. ఇది సాధారణంగా నొప్పి లేదా ఇతర లక్షణాలతో జరుగుతుంది. చాలా మందికి శరీరంలో తల తిరగడం, అలసట, భారంగా అనిపించవచ్చు.

**ఇలా అనిపిస్తే ఏమి చేయాలి..**

ఇది సాధారణమే కావచ్చు. కానీ మీరు తెల్లవారుజామున 2 నుండి 3 రోజులు నిరంతరం అలాంటి లక్షణాలను చూస్తుంటే, దానిని విస్మరించవద్దు. అటువంటి పరిస్థితిలో, వెంటనే వైద్యుడిని సంప్రదించి తనిఖీ చేయించుకోండి. వారు చెప్పిన సలహాలు సూచనలను పాటించండి..

# థైరాయిడ్ రోగులు తప్పక తీసుకోవల్సిన ఆహారాలు ఇవే..!




థైరాయిడ్ సమస్యతో బాధపడేవారు ఆహారంలో తప్పక కొన్ని మార్పులు చేసుకోవాలి. థైరాయిడ్ అనేది శరీర శక్తి స్థాయిలు, జీర్ణక్రియ, ఉష్ణోగ్రత, మానసిక స్థితి, హృదయ స్పందన రేటు, రక్తపోటును నియంత్రించడంలో సహాయపడే ఓ హార్మోన్. ఇది శరీరంపై ప్రతికూల ప్రభావాన్ని చూపితే బద్ధకంగా, బలహీనంగా మారుతుంది. థైరాయిడ్ సమస్యలు ఉంటే ఈ కింది.. థైరాయిడ్.. ఇదొక ప్రాణాంతకమైన ఆరోగ్య సమస్య. సకాలంలో గుర్తిస్తే వైద్యపరంగా చికిత్స చేయవచ్చు. కానీ ఆలసత్వం చేస్తే అది క్యాన్సర్‌గా మారే ప్రమాదం లేకపోలేదు. థైరాయిడ్ సమస్యతో బాధపడేవారు ఆహారంలో తప్పక కొన్ని మార్పులు చేసుకోవాలి. థైరాయిడ్ అనేది శరీర శక్తి స్థాయిలు, జీర్ణక్రియ, ఉష్ణోగ్రత, మానసిక స్థితి, హృదయ స్పందన రేటు, రక్తపోటును నియంత్రించడంలో సహాయపడే ఓ హార్మోన్. ఇది శరీరంపై ప్రతికూల ప్రభావాన్ని చూపితే బద్ధకంగా, బలహీనంగా మారుతుంది. థైరాయిడ్ సమస్యలు ఉంటే ఈ కింది 6 ఆహారాలు తప్పక తీసుకోవాలి..

**థైరాయిడ్ ఉన్నవారు ఏమి తినాలి?**

**సాల్టెడ్ నట్స్**

బ్రెజిల్ నట్స్, మకాడమియా నట్స్, హాజెల్ నట్స్.. వీటిల్లో సెలీనియం పుష్కలంగా ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన థైరాయిడ్ పనితీరుకు ఉపయోగపడుతుంది. వీటన్నింటినీ కలిపి రోజంతా స్నాక్స్ మాదిరి ప్యాకెట్‌లో నిల్వ చేసి.. అప్పుడప్పుడు తీసుకోవచ్చు.

**కాల్చిన చేపలు**

చేపలలో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, సెలీనియం పుష్కలంగా ఉంటాయి. ఇవి ఇన్‌ఫ్లమేటర్ తగ్గించడంలో సహాయపడతాయి. కాల్చిన సాల్మన్, కాడ్, సీ బాస్, హాడాక్, పెర్చ్‌లను భోజనంలో తినవచ్చు. ముగ్గురు భార్యలు, 9 మంది పిల్లలు.. పోషించలేక దొంగగా మారిన మొగుడు! టిష్యూ వాడే వారికి అలర్ట్.. ఇవి ఎంత డేంజరో తెలుసా? ఇంటి కిటికీలో నుంచి రూ.500 నోట్ల వర్షం.. రోడ్డు ఇంజనీర్ అరెస్ట్! స్టార్టప్ కంపెనీలో %జనూ%గా 'శునకం' నియామకం.. సీటు కూడా కావాలట!

**పాల ఉత్పత్తులు**

పెరుగు, ఐస్ క్రీం, పాలు వంటి పాల ఉత్పత్తులలో మంచి మొత్తంలో అయోడిన్ ఉంటుంది. థైరాయిడ్ గ్రంథులు పెరగకుండా నిరోధించడానికి అయోడిన్ అవసరం.

**గుడ్లుజి**

గుడ్లలో సెలీనియం, అయోడిన్ రెండూ మంచి మొత్తంలో ఉంటాయి. గరిష్ట ఆరోగ్య ప్రయోజనాల కోసం మొత్తం గుడ్డును తీసుకోవడం మంచిది. ఎందుకంటే పచ్చసొనలో ఎక్కువ పోషకాలు ఉంటాయి.

**క్యాబేజీ, బ్రోకలీ**

బ్రోకలీ, కాలీఫ్లవర్, క్యాబేజీ, చైనీస్ క్యాబేజీ వంటి మొదలైన కూరగాయలు థైరాయిడ్ సమతుల్యతకు చాలా ప్రయోజనకరంగా ఉంటాయి.

**పండ్లు**

థైరాయిడ్‌ను సమతుల్యంగా ఉంచడానికి అయోడిన్‌తో పాటు సెలీనియం, విటమిన్ డి కూడా అవసరం. దీనితో పాటు పండ్లలోని యాంటీఆక్సిడెంట్లు కూడా చాలా ముఖ్యమైనవి. ఈ కంటెంట్ సాధారణ సమాచారాన్ని మాత్రమే అందిస్తుంది. మరింత సమాచారం కోసం వైద్యుడిని సంప్రదించడం మంచిది.

# చికెన్ బిర్యానీ ఇష్టమా.. లేజీ గర్ల్ రెసిపీని ట్రై చేయండి.. తక్కువ సమయంలోనే రెడీ..



సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న 'లేజీ గర్ల్' బిర్యానీ రెసిపీ కేవలం 30 నిమిషాల్లోనే తయారవుతుంది. ఈ రెసిపీ చేయడానికి ఎక్కువ సమయం లేదా ఎక్కువ శ్రమ అవసరం లేదు. మీరు దీన్ని ఇంట్లో సులభంగా తయారు చేసుకోవచ్చు . కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా ఈ రుచికరమైన బిర్యానీని ఆస్వాదించవచ్చు వంటగదిలో గంటల తరబడి గడపడం ఇష్టపడని వారిలో మీరు కూడా ఒకరా? అయినా సరే బిర్యానీ తినడం అంటే ఇష్టమా.. అయితే ఇది మీ కోసమే.. సోషల్ మీడియాలో వైరల్ అయిన 'లేజీ గర్ల్' బిర్యానీ రెసిపీ కేవలం 30 నిమిషాల్లోనే సిద్ధమవుతుంది. ఈ రెసిపీ చేయడానికి ఎక్కువ సమయం లేదా ఎక్కువ శ్రమ అవసరం లేదు. మీరు దీన్ని ఇంట్లో సులభంగా తయారు చేసుకోవచ్చు. కుటుంబ సభ్యులతో కలిసి ఈ టేస్టీ టేస్టీ బిర్యనీని హ్యాపీగా ఆస్వాదించవచ్చు. ఈ వైరల్ అవుతున్న వీడియో ప్రకారం ఈ చికెన్ బిర్యానీ రెసిపీ ఆరుగురికి సరిపోతుంది. కనుక బిర్యానీ తినాలనిపిస్తే ఈ చికెన్ బిర్యనీని ట్రై చేయండి.. మీ స్నేహితులు, కుటుంబ సభ్యులతో ఈ బిర్యానీ రుచిని ఆనందించండి.

**చికెన్ బిర్యానీకి కావలసిన పదార్థాలు:**

చికెన్ బ్రెస్ట్- 2 వర్కింగ్ ఉమెన్ కోసమే ఈ సింపుల్ టిప్స్ .. ఈజీగా వంట చేసుకోండి.. లేటుగా అయినా లేటెస్ట్‌గా.. అరుదైన ఆ అతిధులను చూసేందుకు క్యూ..! ఎక్కువ సేపు కూర్చుంటున్నారా ఎన్ని వ్యాధులకు వెల్కమ్ చెబుతున్నారా ఈ యోగానాలతో వెర్టిగో (తలతిరగడం) సమస్యకు చెక్ పెట్టండి.. బాస్మతి బియ్యం- 3 కప్పులు బంగాళాదుంప- 2 టమోటా- 2 అల్లం-వెల్లుల్లి పేస్ట్- 1 టేబుల్ స్పూన పచ్చి మిరపకాయలు- 5 బిర్యానీ మసాలా (మీకు నచ్చినది)- 1 ప్యాకెట ఉప్పు- రుచికి సరిపడా కారం- 1 స్పూన్ పసుపు 1/2 స్పూన్ దాల్చిన చెక్క- కొంచెం యాలకులు- 4 వెన్న- 1 టేబుల్ స్పూన పెరుగు- 2 టేబుల్ స్పూన్ పుదీనా- కొంచెం కొత్తిమీర- కట్ట వేయించిన ఉల్లిపాయలు- 1 కప్పు మసాలా దినుసులు- 1 టేబుల్ స్పూన్ బిర్యానీ ఆకు- 1

**తయారీ విధానం:**

1. ముందుగా ఉల్లిపాయలను సన్నగా నిలువుగా కోసి.. అవి క్రిస్పీగా, ముదురు గోధుమ రంగులోకి వచ్చే వరకు వేయించి పక్కన పెట్టుకోండి.
2. ఇప్పుడు బియ్యాన్ని శుభ్రంగా కడిగి.. మసాలా దినులుసులు, బిర్యానీ ఆకు వేసి నానబెట్టండి. తర్వాత చికెన్ బ్రెస్ట్, బంగాళాదుంపలు ,టమోటాలను ముక్కలుగా కోయండి.
3. మందపాటి పాన్ తీసుకుని స్టవ్ మీద పెట్టి దానిపై నూనె రాసి, అల్లం-వెల్లుల్లి పేస్ట్, మిరపకాయలు వేసి, టమోటాలు వేసి మెత్తబడే వరకు వేయించాలి.
4. ఇప్పుడు చికెన్, బంగాళాదుంపలు, పెరుగు, బిర్యానీ మసాలా, సుగంధ ద్రవ్యాలు, మసాలా దినుసులు వేసి బాగా కలిపి కనీసం 15 నిమిషాలు వేయించాలి. ఇలా చేయడం వలన పదార్థాలు పూర్తిగా కలిసిపోతాయి.
5. ఇప్పుడు మరిగించిన బియ్యం మీద బిర్యానీ మసాలా చల్లి వేడి నీరు పోసి బియ్యం 80 శాతం ఉడికిన తర్వాత దింపేయ్యండి.
6. ఇప్పుడు పాన్ లో చికెన్ టొమాటో మసాలా మిశ్రమం వేసి పచ్చి మిరపకాయలు, వేయించిన ఉల్లిపాయల ముక్కలు చల్లి.. పైన ఉడికించిన అన్నం వేయండి.
7. ఆపై ఈ మిశ్రమంపై బిర్యానీ మసాలా, ఫుడ్ కలర్, వెన్న మిశ్రమాన్ని వేసి దానిమీద బటర్ పేపర్ వేసి కవర్ చేయండి. దాదాపు 15 నిమిషాలు ఉడికించండి. అంతే సింపుల్ గా చికెన్ బిర్యానీ రెడీ.. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియా యూజర్స్ ని ఓ రేంజ్ లో షేక్ చేస్తోంది. ముఖ్యంగా బిర్యానీ లవర్స్ ని తెగ ఆకట్టుకుంటుంది

# మీరూ మామిడి పండు తిన్నాక టెంక పడేస్తున్నారా? ఆగండాగండీ..



పిల్లల నుంచి పెద్దల వరకు దాదాపు ప్రతి ఒక్కరూ మామిడి పండ్లు తినడానికి ఇష్టపడతారు. మామిడి పండ్లు రుచికరమైనవి మాత్రమే కాదు, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తాయి. కానీ మామిడి పండు తిన్న తర్వాత దాని టెంక మనం పడేస్తుంటాం.. కానీ మీకు తెలుసా? మామిడి విత్తనాలు కూడా ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయట. ఆయుర్వేద నిపుణుల ప్రకారం.. మామిడి పండ్లలో రాజు. పిల్లల నుంచి పెద్దల వరకు దాదాపు ప్రతి ఒక్కరూ దీన్ని తినడానికి ఇష్టపడతారు. మామిడి పండ్లు రుచికరమైనవి మాత్రమే కాదు, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తాయి. కానీ మామిడి పండు తిన్న తర్వాత దాని టెంక మనం పడేస్తుంటాం.. కానీ మీకు తెలుసా? మామిడి విత్తనాలు కూడా ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయట. ఆయుర్వేద నిపుణుల ప్రకారం మామిడి పండు విత్తనాలను ఆరోగ్యానికి ప్రభావవంతమైన మూలికగా భావిస్తున్నారు. ఆరోగ్యానికి ఈ విత్తనాలు ఎలా ఉపయోగపడతాయో ఇక్కడ తెలుసుకుందాం.. మనం సాధారణంగా మామిడి గుజ్జును తినేసి, దాని టెంకను పారేస్తాం. కానీ దాని నుంచి తయారుచేసిన పొడికి చాలా వ్యాధులను నయం చేసే శక్తి ఉందని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. అందుకే వీటిని చెత్తబుట్టలో వేసే ముందు కాస్త ఆలోచించడం మంచిది. మామిడి పండు లోపల ఉండే విత్తనం ఎండబెట్టి పొడిగా చేసుకోవాలి. ఈ పొడిని తీసుకోవడం వల్ల హృదయ సంబంధ వ్యాధులు, అధిక రక్తపోటు ప్రమాదం తగ్గుతుంది. మామిడి పొడిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించవచ్చు. ఇది మధుమేహంతో బాధపడేవారికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. మామిడి పొడిలోని విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు శరీర రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. వైరస్లు, బ్యాక్టీరియా వల్ల కలిగే ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తాయి. మామిడి పొడిలోని క్రియాశీల సమ్మేళనాలు కాలేయాన్ని శుభ్రపరుస్తాయి. దాని పనితీరును మెరుగుపరుస్తాయి. ఫలితంగా కాలేయం మరింత శక్తివంతంగా పనిచేస్తుంది. వ్యర్థాలను సులభంగా తొలగిస్తుంది. మామిడి పొడిలో కాల్షియం, భాస్వరం, మెగ్నీషియం వంటి ముఖ్యమైన ఖనిజాలు ఉంటాయి. ఇవి ఎముకల ఆరోగ్యానికి చాలా అవసరం. ఈ ఖనిజాలు ఎముకలను బలోపేతం చేయడంలో సహాయపడతాయి. ఈ పొడి పిల్లలతో పాటు పెద్దల అభివృద్ధికి కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఈ పొడి శరీరంలో మంటను తగ్గించే లక్షణాలను కలిగి ఉంటుందని పరిశోధనల్లో తేలింది. కీళ్ల నొప్పులు ఉన్నవారికి మామిడి విత్తనాల పొడి ప్రయోజనకరంగా ఉంటుంది. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ పొడిని తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ సక్రమంగా పనిచేయడానికి సహాయపడుతుంది. ఈ పొడిలోని ఫైబర్ కంటెంట్ అజీర్ణం, ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. మామిడి పొడి నుంచి తీసిన నూనె చర్మానికి సహజ మాయిశ్చరైజర్‌గా పనిచేస్తుంది. ఇది పొడి చర్మాన్ని మృదువుగా చేస్తుంది. ఇందులో తేనె లేదా పాలు కలిపి ఫేస్ ప్యాక్‌గా అప్లై చేయడం వల్ల చర్మం కాంతివంతంగా ఉంటుంది.

**మామిడి పొడిని ఎలా తయారు చేయాలంటే?**

మామిడి గింజలను ఎండలో బాగా ఎండబెట్టాలి. తరువాత వాటిని మిక్సీలో పొడిగా చేసుకోవాలి. తరువాత ఈ పొడిని టీలో కలిపి ప్రతిరోజూ తాగవచ్చు. లేదా స్మూతీలు, జ్యూస్‌లలోనూ చేర్చుకోవచ్చు. ఇది శరీరానికి శక్తిని అందిస్తుంది. ఇది దీర్ఘకాలిక ప్రయోజనాలను కూడా అందిస్తుంది. ఈ కంటెంట్ సాధారణ సమాచారాన్ని మాత్రమే అందిస్తుంది. మరింత సమాచారం కోసం వైద్యుడిని సంప్రదించడం మంచిది

# రుచిగా ఉంటుందని మీరూ ఫ్రైలు ఇలా చేస్తున్నారా? ఈ పొరబాటు గుండెపోటుకు రహదారి..



కూరగాయలతో రుచికరమైన క్రిస్పీ ఫ్రై వంటకాలు చేసే అలవాటు మనలో చాలా మందికి ఉంటుంది. అయితే వంట కోసం మార్కెట్లో దొరికే రకరకాల నూనెలు వాడుతుంటారు. ఇక కూరలు, వేపుడు వంటి ఆహారాలు తయారు చేసిన తర్వాత అధిక నూనె వినియోగంతోపాటు చివరిలో వాటిపై నెయ్యి కూడా చిలికిస్తారు.. చాలా మంది ఇళ్లలో రకరకాల కూరగాయలతో రుచికరమైన క్రిస్పీ ఫ్రై వంటకాలు చేస్తుంటారు. అయితే వంట కోసం మార్కెట్లో దొరికే రకరకాల నూనెలు వాడుతుంటారు. ఇక కూరలు, వేపుడు వంటి ఆహారాలు తయారు చేసిన తర్వాత అధిక నూనె వినియోగంతోపాటు చివరిలో వాటిపై నెయ్యి కూడా చిలికిస్తారు. అయితే ఈ అలవాటు అంత మంచిది కాదని నిపుణులు అంటున్నారు. తరచూ ఇలా వంట నూనెల విషయంలో చేసే పొరబాట్లు శరీరంలో వివిధ సమస్యలకు కారణం అవుతాయట. ముఖ్యంగా గుండె జబ్బుల సమస్యలు అధికమవుతాయని హెచ్చరిస్తున్నారు. కూరగాయలను ఏ నూనెలో వేయించాలో తెలుసుకోవాలి. రుచి కోసం చేసే పొరబాట్లు ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపుతాయో నిపుణుల మాటల్లో మీ కోసం.. ఆరోగ్యానికి ఎటువంటి హాని కలిగించకుండా ఏ నూనె వాడాలి? కూరగాయలను ఎలా వేయించాలి? వంటి విషయాల గురించి నిపుణులు ఏం చెబుతున్నారంటే.. వంటలో ఆవాల నూనె లేదంటే నువ్వుల నూనెను వినియోగించడం సురక్షితమని చెబుతున్నారు. ఈ నూనెలు తక్కువ మొత్తంలో ఉపయోగించడం వల్ల శరీరానికి ఎటువంటి హాని జరగదు. అయితే కూరగాయలు వేయించేటప్పుడు, వాటిని నెయ్యితో వేయించడానికి ప్రయత్నించాలి. పప్పులను వేయించడానికి కూడా, నూనెకు బదులుగా నెయ్యిని వాడటం మంచిది. ఇది శరీరంలో ఒమేగా 3, ఒమేగా 6 సమతుల్యతను కాపాడుతుంది. శరీరం కూడా ఆరోగ్యంగా ఉంటుంది.

# ఏప్రిల్‌లో వడ్డీ రేట్ల కోత ఉండదు

## ఇరాన్-అమెరికా యుద్ధంతో వేచి చూసే వ్యూహం

గుడ్‌రిటర్న్స్ పోల్స్ ప్రకారం, ఏప్రిల్ 6న ప్రారంభం కానున్న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్రవ్య విధాన కమిటీ (ఎంపీసీ) సమావేశంలో రెపో రేటును 5.25% వద్ద యథాతథంగా ఉంచే అవకాశం ఎక్కువగా ఉంది. ఇరాన్-అమెరికా యుద్ధం వల్ల భారతదేశం ఎదుర్కొంటున్న భౌగోళిక రాజకీయ అనిశ్చితి, స్థూల ఆర్థిక పరిస్థితుల కారణంగా తటస్థ వైఖరిని కొనసాగించనుంది. గవర్నర్ సంజయ్ మల్హోత్రా నేతృత్వంలోని ఆరుగురు సభ్యుల ప్యానెల్, రెపో రేటుపై చర్చించేందుకు ఏప్రిల్ 6 నుంచి ఏప్రిల్ 8 మధ్య సమావేశం కానుంది.ప్రస్తుత భౌగోళిక రాజకీయ పరిస్థితులు, ముఖ్యంగా పశ్చిమాసియాలో ఇరాన్, అమెరికా మధ్య కొనసాగుతున్న యుద్ధం, భారత ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఈ నేపథ్యంలో 'గుడ్‌రిటర్న్స్' నిర్వహించిన సర్వేలో మెజారిటీ నిపుణులు (92% పైగా) ఆర్‌బిఐ తన వడ్డీ రేట్ల విషయంలో ఎటువంటి మార్పులు చేయకుండా 'యథాతథ స్థితి'ని కొనసాగిస్తుందని భావించడం గమనార్హం.భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ముఖ్యంగా ఇరాన్-అమెరికా యుద్ధం, భారతదేశంలో ముడి చమురు, పెట్రోలియం, కీలక పెట్రోకెమికల్ సరఫరాలో కొరతలు, రూపాయి బలహీనత, ప్రపంచ ఇంధన ధరల పెరుగుదల వంటి సమస్యలను సృష్టించాయి. ఈ పరిస్థితులు పరిశ్రమలు, గృహాల వినియోగం, పెట్టుబడులపై ఒత్తిడిని కలిగిస్తాయి. ఫలితంగా జీడీపీ వృద్ధి మందగించడం, ద్రవ్యోల్బణం పెరగడం వంటి స్టాగ్‌ఫ్లేషన్ పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉంది.భారత ఫారెక్స్ రిజర్వులను దెబ్బతీసిన ఇరాన్ యుద్ధం..భారీగా తగ్గిన బంగారం నిల్వలు..భారత ఫారెక్స్ రిజర్వులను దెబ్బతీసిన ఇరాన్ యుద్ధం..భారీగా తగ్గిన బంగారం నిల్వలు..ఏప్రిల్‌లో ఆర్‌బిఐ ఎంపిసి సమావేశం: గుడ్‌రిటర్న్స్ పోల్ ప్రకారం వడ్డీ రేట్ల కోత ఉండదని తేల్చి చెప్పారు. 25 మంది మార్కెట్ భాగస్వాములలో మొత్తం 23 మంది, అంటే 92 శాతం మంది, ఆర్‌బిఐ రెపో రేటు కోతను యథాతథంగా ఉంచాలంటూ దాని తటస్థ వైఖరికి అనుకూలంగా ఓటు వేశారు. కేవలం ఇద్దరు మార్కెట్ భాగస్వాములు మాత్రమే రేటు కోతకు కొంత అవకాశం ఉండవచ్చని సూచించారు. గత ఎంపీసీ సమావేశంలో, ఫిబ్రవరిలో, రెపో రేటును తటస్థంగా ఉంచింది. అనుకూల ద్రవ్యోల్బణ అంచనాలు, దేశీయ వృద్ధి వేగం, బాహ్య ఆర్థిక అవకాశాలను పరిగణనలోకి తీసుకొని ఈ నిర్ణయం తీసుకున్నారు. అయితే, ఈసారి ఇరాన్-అమెరికా యుద్ధం యొక్క ద్రవ్యోల్బణం మరియు జీడీపీ వృద్ధి అంచనాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఏప్రిల్ ఎంపీసీ సమావేశంలో వడ్డీ రేట్లలో తటస్థత కొనసాగిస్తూ, పరిస్థితులు మరింత బలహీనపడితే రాబోయే ఎంపీసీ సమావేశాల్లో చర్యలు తీసుకునే అవకాశం ఉంచుతుంది. కారణాలను ఓ సారి చూస్తే..1. స్టాగ్‌ఫ్లేషన్ భయాలు:భారతదేశం ప్రస్తుతం 'స్టాగ్‌ఫ్లేషన్' ముప్పును ఎదుర్కొంటోంది. అంటే ఒకవైపు ఆర్థిక వృద్ధి మందగిస్తూ, మరోవైపు నిత్యావసర వస్తువుల ధరలు (ద్రవ్యోల్బణం) విపరీతంగా పెరగడం. పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా సరఫరా గొలుసు దెబ్బతినడం, చమురు ధరలు పెరగడం దీనికి ప్రధాన కారణాలుగా మారుతున్నాయని బ్రిక్‌వర్క్ రేటింగ్స్ రీసెర్చ్ హెడ్ రాజీవ్ శరణ్ తెలిపారు.ఇరాన్-అమెరికా యుద్ధం ఆర్‌బిఐ యొక్క ద్రవ్యోల్బణం, జిడిపి వృద్ధి అంచనాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.2. పశ్చిమాసియా యుద్ధ ప్రభావం:ఇరాన్-అమెరికా మధ్య యుద్ధం ఏప్రిల్‌లో రెండో నెలలోకి ప్రవేశించినా, ఉద్రిక్తతలు తగ్గకపోవడం ఆందోళన కలిగిస్తోంది. హోర్ముజ్ జలసంధి వంటి కీలక మార్గాల్లో ఆంక్షలు లేదా దాడులు జరిగితే, ప్రపంచ చమురు సరఫరా నిలిచిపోయి భారత్ వంటి దిగుమతులపై ఆధారపడే దేశాలకు ఇంధన ధరల భారం తడిసి మోపెడవుతుంది.3. ఆర్‌బిఐ ముందున్న సవాలు:ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయాలంటే వడ్డీ రేట్లు పెంచాలి,




కానీ అలా చేస్తే ఇప్పటికే మందగించిన ఆర్థిక వృద్ధి మరింత దెబ్బతినే ప్రమాదం ఉంది. అందుకే, ప్రస్తుతానికి వడ్డీ రేట్లను మార్చకుండా వేచి చూసే ధోరణిని అవలంబించాలని ఆర్‌బిఐ భావిస్తున్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు.4. రూపాయి విలువ, మార్కెట్ సెంటిమెంట్:యుద్ధం మరియు అనిశ్చితి వల్ల అంతర్జాతీయ పెట్టుబడిదారులు వెనక్కి తగ్గే అవకాశం ఉంది. ఇది రూపాయి విలువపై ఒత్తిడి పెంచుతుంది. రాబర్ట్ కియోసాకి వంటి ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నట్లుగా, ఇటువంటి సంక్షోభ సమయాల్లో బంగారం మరియు బిట్‌కాయిన్ వంటి ప్రత్యామ్నాయ ఆస్తుల వైపు మదుపరులు మొగ్గు చూపే అవకాశం కనిపిస్తోంది.భారత ప్రభుత్వం సర్దుబాట్లు, ఇంధన ధరల నియంత్రణల ద్వారా వినియోగదారులు కొంతసేపు సాపేక్షంగా సురక్షితంగా ఉన్నప్పటికీ, పెరుగుతున్న ఆహార ధరలుకి తటస్థ విధానంలో కొంత సవాలు వేస్తున్నాయి.చీఫ్ ఎకనామిస్ట్ మిగెల్ చాంకో చెప్పినట్లుగా, ఏప్రిల్ ఎంపీసీ సమావేశంలో వడ్డీ రేట్ల పెంపు ప్రధానంగా ఆహార ద్రవ్యోల్బణ ఒత్తిళ్ల వేగాన్ని బట్టి నిర్ణయించబడుతుంది.ఇరాన్-అమెరికా యుద్ధం ముడి చమురు ధరలు, రూపాయి బలహీనత, ఇంధన సరఫరా సమస్యల ద్వారా పరిశ్రమలపై భారం మోపుతూ, భారత జీడీపీ వృద్ధి మీద తక్షణ ప్రభావం చూపవచ్చు. దీర్ఘకాలంలో, దీన్ని దృష్టిలో ఉంచుకొని తటస్థ విధానాన్ని కొనసాగిస్తూ, పరిస్థితులు మరింత తీవ్రతరం అయినప్పుడు వడ్డీ రేట్లపై చర్య తీసుకోవడానికి రోడ్‌మ్యాప్ సెట్ చేస్తుంది. ద్రవ్యోల్బణంపై భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల ప్రభావం ఆలస్యంగా ఉన్నప్పటికీ, పెరుగుతున్న ఆహార ధరలు స్వల్పకాలిక ద్రవ్యోల్బణ లక్ష్యాలను ఆర్‌బిఐ సవరించడానికి దారితీయవచ్చు.ఏదేమైనా ఎంపీసీ ఏప్రిల్ 2026 సమావేశం భారతదేశ ఆర్థిక పరిస్థితులు, ఇంధన ధరలు, భౌగోళిక రాజకీయ పరిస్థితులు, జీడీపీ వృద్ధి అంచనాలను పరిగణనలోకి తీసుకొని, తటస్థ విధానాన్ని కొనసాగించడం, వేచి చూడటం, అవసరమైతే రాబోయే సమావేశాల్లో మార్పులు చేయడానికి అవకాశం ఉంచడం అనే వ్యూహాన్ని అవలంబిస్తుంది.

# బంగారం ధర భారీగా తగ్గింది



## ఈ రోజు తగ్గుదలతో పసిడి రేటు ఎంత వరకు పడిపోయిందంటే..

బంగారం ధరలు శాంతించాయి. గత కొంత కాలంగా భారీగా పెరుగుతూ వచ్చిన పసిడి ధరలు నేల చూపులు చూశాయి. అంతర్జాతీయంగా నెలకున్న ఉద్రిక్తతలతో డాలర్ విలువ పుంజుకునే పరిస్థితులు కనిపిస్తున్నాయి ఈ నేపథ్యంలో పెట్టుబడిదారులు డాలర్ ఆధారిత ఆస్తుల మీదకు పెట్టుబడులను మళ్లిస్తున్నారు. దీంతో పసిడి ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. సాధారణంగా వార్ ప్రభావంతో బంగారం ధరలు పెరగాలి. అయితే ఈ సారి అందుకు విరుద్ధంగా జరుగుతోంది. ఇరాన్ యుద్ధ ప్రభావం బంగారం ధరల మీద అంతగా ప్రభావం చేపడం లేదు. ఈ రోజు ధరలను ఓ సారి చూసినట్లయితే భారీగా తగ్గుముఖం పట్టాయని చెప్పవచ్చు.ఏప్రిల్ 6, సోమవారం దేశంలో బంగారం ధరలను పరిశీలిస్తే..24 క్యారట్ల గ్రాము ధర రూ.180 తగ్గి రూ.14,913 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇక 22 క్యారట్ల గ్రాము బంగారం ధర రూ.165 తగ్గి రూ.13,670 వద్ద ట్రేడ్ అవుతోంది. అలాగే 18 క్యారట్ల గ్రాము బంగారం ధర రూ.135 తగ్గి రూ.11,185 వద్ద ట్రేడ్ అవుతోంది. 100 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ. 18,000 తగ్గి రూ.14,91,300 వద్ద ట్రేడ్ అవుతోంది. అలాగే 22 క్యారట్ల బంగారం ధర 100 గ్రాములు రూ.16,500 తగ్గి రూ. 13,67,000 వద్ద ట్రేడ్ అవుతోంది. 18 క్యారట్ల బంగారం ధర 100 గ్రాములు రూ.13,500 తగ్గి రూ.11,18,500 వద్ద ట్రేడ్ అవుతోంది.హైదరాబాద్ నగరంలో నేడు బంగారం ధరలను ఓ సారి పరిశీలిస్తే.. 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,800 తగ్గి రూ.1,49,130 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.1650 తగ్గి రూ.1,36,700 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.1,350 తగ్గి రూ.1,11,850 గా నమోదైంది.విజయవాడ నగరంలో బంగారం ధరలను ఓ సారి పరిశీలిస్తే.. 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,800 తగ్గి రూ.1,49,130 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.1650 తగ్గి రూ.1,36,700 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.1,350 తగ్గి రూ.1,11,850 గా నమోదైంది.చెన్నైలో 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,50,660 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.1,38,100 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.1,15,200 గా నమోదైంది.ప్రపంచం ముప్పు ముంగిట్లో ఉంది.. ఈ మూడు ఆస్తులు తప్ప మిమ్మల్ని ఏవీ కాపాడలేవంటున్న కియోసాకి..ప్రపంచం ముప్పు ముంగిట్లో ఉంది.. ఈ మూడు ఆస్తులు తప్ప మిమ్మల్ని ఏవీ కాపాడలేవంటున్న కియోసాకి..ముంబై నగరంలో నేడు బంగారం ధరలను ఓ సారి పరిశీలిస్తే.. 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,800 తగ్గి రూ.1,49,130 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.1650 తగ్గి రూ.1,36,700 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.1,350 తగ్గి రూ.1,11,850 గా నమోదైంది.ఇక ఢిల్లీలో 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,49,280 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.1,36,850 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.1,12,000 గా నమోదైంది.ఇక అహమ్మదాబాద్ లో 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,49,180 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల ధర రూ.1,36,750 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.1,11,900 గా నమోదైంది.మీ ఏరియాలో బంగారం ధరలు తెలుసుకోవాలనుకుంటే ఈ లింక్ మీద క్లిక్ చేసి తెలుసుకోవచ్చుబెంగళూరు నగరంలో బంగారం ధరలను ఓ సారి పరిశీలిస్తే.. 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1800 తగ్గి రూ.1,49,130 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.1650 తగ్గి రూ.1,36,700 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.1,350 తగ్గి రూ.1,11,850 గా నమోదైంది.కలకత్తా నగరంలో ధరలను ఓ సారి పరిశీలిస్తే.. 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1800 తగ్గి రూ.1,49,130 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.1650 తగ్గి రూ.1,36,700 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.1,350 తగ్గి రూ.1,11,850 గా నమోదైంది.విశాఖ నగరంలో బంగారం ధరలను ఓ సారి పరిశీలిస్తే.. 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1800 తగ్గి రూ.1,49,130 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.1650 తగ్గి రూ.1,36,700 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.1,350 తగ్గి రూ.1,11,850 గా నమోదైంది.డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# బేగంపేట ఎయిర్‌పోర్ట్ కింద భారీ టన్నెల్

## ఇక ఆ ఏరియాల్లో ట్రాఫిక్ కష్టాలుండవ్!

హైదరాబాద్ నగరంలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యల గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ముఖ్యంగా సికింద్రాబాద్, ప్యారడైజ్ మీదుగా వెళ్లే ప్రయాణికులకు ట్రాఫిక్ ఒక పెద్ద సవాలుగా మారింది. అయితే, ఈ సమస్యకు పరిష్కారంగా తెలంగాణ ప్రభుత్వం ఒక భారీ ప్రాజెక్టును పట్టాలెక్కించింది. బేగంపేట ఎయిర్‌పోర్ట్ రన్‌వే కింద నుంచి 600 మీటర్ల పొడవైన, ఆరు వరుసల అండర్‌పాస్ టన్నెల్‌ను నిర్మించేందుకు సన్నాహాలు చేస్తోంది. దీనికి సంబంధించి ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నుంచి త్వరలోనే అనుమతులు లభించే అవకాశం ఉంది.ఏఏఐ అనుమతి ఎప్పుడుఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు సంబంధించి ఇప్పటికే ఏఏఐ బోర్డు చర్చలు జరుపుతోంది. తాజా సమాచారం ప్రకారం, మరో రెండు వారాల్లో దీనికి గ్రీన్ సిగ్నల్ లభించే ఛాన్స్ ఉంది. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా , ఏఏఐ బృందాలు సంయుక్తంగా ఈ డిజైన్లను పరిశీలిస్తున్నాయి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాజెక్టుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. దేశంలోనే మొదటిసారిగా ఒక రన్‌వే కింద ట్రాఫిక్ టన్నెల్ నిర్మించడం ఇదే కావడం విశేషం.రూ. 550 కోట్లతో ఎలివేటెడ్ కారిడార్హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో ప్యారడైజ్ నుంచి సుచిత్ర జంక్షన్ వరకు దాదాపు 5.5 కిలోమీటర్ల మేర ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తున్నారు. దీని మొత్తం ఖర్చు సుమారు రూ. 550 కోట్లుగా అంచనా వేస్తున్నారు. ఈ కారిడార్‌లో భాగంగానే బేగంపేట రన్‌వే కింద టన్నెల్ రానుంది. దీనివల్ల ఉత్తర తెలంగాణ జిల్లాల వైపు వెళ్లే ప్రయాణికులకు ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుంది.తడ్బండ్ మలుపు వద్ద ఇబ్బందులు దూరంసాధారణంగా తడ్బండ్ ప్రాంతంలో రోడ్డు విస్తరణ చేయడం చాలా కష్టతరంగా మారింది. అక్కడ మలుపులు ఎక్కువగా ఉండటం వల్ల ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతున్నాయి. ఈ సమస్యను అధిగమించేందుకు అధికారులు బేగంపేట ఎయిర్‌పోర్ట్ కింద నుంచి నేరుగా టన్నెల్ నిర్మించాలని నిర్ణయించారు. ఈ సొరంగ మార్గం అందుబాటులోకి వస్తే, వాహనాలు ఎక్కడా ఆగకుండా వేగంగా వెళ్లడానికి వీలవుతుంది. ఇప్పటికే ప్యారడైజ్ వద్ద నిర్మాణ పనులు మొదలయ్యాయి.రెండేళ్లలో పూర్తి చేసే లక్ష్యంఈ ప్రాజెక్టును వచ్చే రెండేళ్లలోగా పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. గత రెండేళ్లుగా ఈ ప్రక్రియపై కసరత్తు జరుగుతోంది. ఇటీవల వారణాసి ఎయిర్‌పోర్ట్ కింద కూడా ఇలాంటి అండర్‌పాస్ నిర్మాణానికి అనుమతి వచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పుడు అదే బాటలో హైదరాబాద్ కూడా




నిలవబోతోంది. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే భాగ్యనగర మకుటంలో మరో మణిహారం చేరినట్టే, అలాగే వేలమంది వాహనదారులకు ట్రాఫిక్ నరకం నుంచి విముక్తి కలుగుతుంది.ఏదేమైనా రాబోయే రోజుల్లో భాగ్యనగర ప్రయాణం మరింత సుఖమయం కానుంది. ప్యారడైజ్ నుంచి సుచిత్ర వరకు ప్రయాణించే వారికి, ముఖ్యంగా సికింద్రాబాద్ వాసులకు ఈ ప్రాజెక్టు ఒక పెద్ద వరమనే చెప్పాలి. ప్రభుత్వం నిర్దేశించుకున్న రెండేళ్ల గడువులోగా ఈ పని పూర్తయితే, హైదరాబాద్ మౌలిక సదుపాయాల రంగంలో మరో సరికొత్త రికార్డు సృష్టించడం ఖాయం.

# హోర్ముజ్ జలసంధిపై కీలక నిర్ణయం


## ఊపిరి పీల్చుకోనున్న ఆయిల్ మార్కెట్!



ప్రస్తుతం పశ్చిమ ఆసియాలో నెలకొన్న ఇరాన్ వార్ పరిస్థితులు ప్రపంచవ్యాప్తంగా కలకలం రేపుతున్నాయి. అమెరికా, ఇజ్రాయెల్ , ఇరాన్ మధ్య ముదురుతున్న పోరు ఇంధన మార్గాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. అయితే తాజాగా ఇరాక్ దేశానికి ఇరాన్ ఒక కీలక మినహాయింపునిచ్చినట్లు తెలుస్తోంది. హోర్ముజ్ జలసంధి గుండా ఇరాక్ చమురు రవాణాపై ఉన్న పరిమితులను ఇరాన్ తొలగించిందనే నివేదికల నేపథ్యంలో ఇరాక్ తన ఖాతాదారులకు కీలక ఆదేశాలు జారీ చేసింది.24 గంటల్లోగా ప్లాన్ ఇవ్వాలి: సోమోఇరాక్ ప్రభుత్వ చమురు మార్కెటింగ్ సంస్థ 'సోమో', తన కస్టమర్లందరూ రాబోయే 24 గంటల్లోగా ఆయిల్ లోడింగ్ ప్లాన్లను సమర్పించాలని కోరింది. చమురు ఎగుమతుల కొనసాగింపు , స్థిరత్వాన్ని నిర్ధారించడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు సోమో స్పష్టం చేసింది. బాస్రా ఆయిల్ టెర్మినల్ సహా అన్ని లోడింగ్ పాయింట్లు పూర్తిస్థాయిలో పనిచేస్తున్నాయని, ఎటువంటి ఆంక్షలు లేకుండా కాంట్రాక్టు ప్రకారం చమురు సరఫరా చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని పేర్కొంది.పడిపోయిన ఉత్పత్తి.. పుంజుకునే అవకాశం!అమెరికా-ఇజ్రాయెల్ , ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధం కారణంగా ఇరాక్ చమురు ఉత్పత్తి గణనీయంగా పడిపోయింది. ప్రస్తుతం రోజుకు కేవలం 8 లక్షల బారెళ్ల ఉత్పత్తికి పడిపోయిన పరిస్థితి నుంచి మళ్లీ గట్టెక్కాలని ఇరాక్ భావిస్తోంది. హోర్ముజ్ జలసంధి గుండా రవాణాకు అనుమతి లభించడం వల్ల ఇరాక్ ఆర్థిక వ్యవస్థకు కొంత ఊరట లభించే అవకాశం ఉంది.ట్రంప్ డెడ్ లైన్.. యుద్ధ నేరాలపై చర్చమరోవైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. మంగళవారం లోగా హోర్ముజ్ జలసంధిని తెరవకపోతే ఇరాన్‌లోని పవర్ ప్లాంట్లు, వంతెనలపై దాడులు చేస్తామని హెచ్చరించారు. అయితే ఈ హెచ్చరికలను డెమొక్రాటిక్ నాయకులు ఖండించారు. ఇవి యుద్ధ నేరాల కిందికి వస్తాయని మండిపడ్డారు. ఇరాన్ కూడా ట్రంప్ డెడ్ లైన్‌ను తోసిపుచ్చడమే కాకుండా అమెరికా దాడులు ఉధృతం చేస్తే హోర్ముజ్ జలసంధి అవతల ఉన్న అంతర్జాతీయ ఇంధన మార్గాలను కూడా ప్రమాదంలో పడేస్తామని హెచ్చరించింది.ఇరు దేశాల్లో ప్రాణనష్టం.. శాంతి చర్చల ప్రయత్నాలుఇరాన్‌లోని బహరెస్తాన్, టెహ్రాన్, కోమ్ ప్రాంతాల్లో అమెరికా-ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఆరుగురు పిల్లలతో సహా సుమారు 22 మంది మరణించినట్లు సమాచారం. దీనికి ప్రతీకారంగా ఇరాన్ జరిపిన క్షిపణి దాడుల్లో ఇజ్రాయెల్‌లోని హైఫా నగరంలో ఒక భవనం కుప్పకూలి ఇద్దరు మరణించారు. అబుదాబి, కువైట్ వంటి ప్రాంతాల్లో కూడా క్షిపణి శకలాలు పడటంతో ఆందోళన నెలకొంది. ఈ ఉద్రిక్తతల మధ్య పాకిస్థాన్, ఈజిప్ట్, టర్కీ మధ్యవర్తులు 45 రోజుల కాల్పుల విరమణ కోసం గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు.ఇరాన్ వార్ కారణంగా గ్లోబల్ ఆయిల్ మార్కెట్ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోంది. హోర్ముజ్ జలసంధి మూతపడితే ప్రపంచవ్యాప్తంగా పెట్రోల్ ధరలు ఆకాశాన్నంటడం ఖాయం. ప్రస్తుతం ఇరాక్ చేస్తున్న ప్రయత్నాలు కొంతవరకు సరఫరాను మెరుగుపరిచినా.. అమెరికా విధించిన మంగళవారం గడువు ముగిసిన తర్వాత పరిస్థితులు మరింత దారుణంగా మారతాయేమోనన్న భయం ఇన్వెస్టర్లలో నెలకొంది. శాంతి చర్చలు సఫలమైతే తప్ప ఈ ఇంధన యుద్ధానికి ఇప్పట్లో తెరపడేలా కనిపించడం లేదు.

# బెంగళూరు ట్రాఫిక్ క్లియర్ కావాలంటే

## 25 అండర్పాసులు, 35 ఫ్లైవోర్స్, 101 స్కైవాక్స్ కావాల్సిందే..



బెంగళూరు నగరంలో నానాటికీ పెరుగుతున్న వాహనాల రద్దీని నియంత్రించడానికి, పాదచారుల భద్రతను మెరుగుపరచడానికి బెంగళూరు ట్రాఫిక్ పోలీసులు సిద్ధం చేసిన సమగ్ర ప్రణాళిక నగర భవిష్యత్తుకు ఒక కీలక మార్గదర్శిగా కనిపిస్తోంది. రద్దీ డేటా, ప్రమాదాల విశ్లేషణ ఆధారంగా రూపొందించిన ఈ నివేదిక, కేవలం రహదారుల విస్తరణపైనే కాకుండా, పాదచారుల ప్రాణ రక్షణపై కూడా దృష్టి సారించడం విశేషం. నగరంలో ట్రాఫిక్ సాఫీగా సాగడానికి 35 కొత్త ఫ్లైఓవర్లు, 25 అండర్‌పాస్‌లు అవసరమని దీూ గుర్తించింది. ఐటీ కారిడార్లైన వైట్‌ఫీల్డ్, మహాదేవపుర ప్రాంతాల్లోనే 24 ఫ్లైఓవర్లను ప్రతిపాదించారు. వర్తూర్ కోడి, గుంజూర్ వంటి జంక్షన్లలో పెరిగిన రద్దీని తగ్గించడం దీని ప్రధాన ఉద్దేశం.అలాగే హెబ్బాల్, ఇబ్లూర్, సరక్కి సర్కిల్ వంటి రద్దీ ప్రాంతాల్లో అండర్‌పాస్‌ల ద్వారా సిగ్నల్ రహిత ప్రయాణాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.గత మూడేళ్లలో పాదచారుల మరణాలు స్వల్పంగా తగ్గినప్పటికీ (2023లో 260 నుండి 2025లో 225కి), మౌలిక సదుపాయాల లోపం వల్ల ఇంకా ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. దీనిని అరికట్టడానికి 101 స్కైవాక్‌లను నిర్మించాలని ప్రతిపాదించారు. ముఖ్యంగా జాతీయ రహదారి 44, హోసూర్ రోడ్, ఓల్డ్ మద్రాస్ రోడ్ వంటి హైవేల వెంబడి పాదచారులు రోడ్డు దాటడం అత్యంత ప్రమాదకరంగా మారింది. ఈ ప్రాంతాల్లో స్కైవాక్‌ల నిర్మాణం మరణాల సంఖ్యను గణనీయంగా తగ్గించగలదు. బెంగళూరు మేక్రి సర్కిల్‌లో ట్రాఫిక్ కష్టాలకు చెక్: రూ. 420 కోట్లతో భారీ ఫ్లైఓవర్! బెంగళూరు మేక్రి సర్కిల్‌లో ట్రాఫిక్ కష్టాలకు చెక్: రూ. 420 కోట్లతో భారీ ఫ్లైఓవర్!ఈ ప్రతిపాదనలు కేవలం ప్రస్తుత అవసరాల కోసం మాత్రమే కాకుండా, భవిష్యత్తులో వాహనాల పెరుగుదలను (ప్రతిరోజూ దాదాపు 2,000 కొత్త వాహనాలు) పరిగణనలోకి తీసుకుని సిద్ధం చేశారు. ఎంఎస్ పాల్య వంటి ప్రాంతాల్లో జరిగిన 'కేస్ స్టడీ' ద్వారా ట్రాఫిక్ మళ్లింపులు మరియు ప్రత్యామ్నాయ మార్గాల ఆవశ్యకతను పోలీసులు శాస్త్రీయంగా నిరూపించారు.గ్రేటర్ బెంగళూరు అథారిటీ ఈ నివేదికను ఐదు కొత్త కార్పొరేషన్లకు బదిలీ చేసింది. జంక్షన్ల మెరుగుదల, బస్ స్టాప్‌ల తరలింపు వంటి చిన్న పనులు ఇప్పటికే ప్రారంభం కావడం శుభపరిణామం. అయితే, ఫ్లైఓవర్లు మరియు అండర్‌పాస్‌ల వంటి దీర్ఘకాలిక ప్రాజెక్టులు సకాలంలో పూర్తయితేనే బెంగళూరు వాసులకు ట్రాఫిక్ నరకం నుండి విముక్తి లభిస్తుంది.బెంగళూరును కేవలం వాహనాల నగరంగానే కాకుండా, పాదచారులకు కూడా సురక్షితమైన నగరంగా మార్చాలనే దీూ సంకల్పం ప్రశంసనీయం. ఈ 170కి పైగా మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు పూర్తయితే, నగర రవాణా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు వచ్చే అవకాశం ఉంది.డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# ఇరాన్‌లో వైమానిక దాడులు.. 13 మంది మృతి



ఇరాన్‌లో వైమానిక దాడుల కారణంగా 13 మంది మృతి చెందారు. సోమవారం తెల్లవారుజామున టెహ్రాన్‌కు నైరుతి దిశలో ఉన్న బహారెస్థాన్‌లోని ఒక నివాస భవనంపై వైమానిక దాడి జరిగినట్లు స్థానిక మీడియా తెలిపింది. అలాగే టెహ్రాన్‌లోని షరీఫ్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ పైనా దాడులు జరిగినట్లు వెల్లడించింది.క్యాంపస్ సమీపంలోని సహజవాయువు సరఫరా చేసే పైపులైన్‌ను లక్ష్యంగా చేసుకున్నట్లు తెలుస్తోంది. క్యాంపస్ పక్కనే ఉన్న సహజవాయువు పంపిణీ కేంద్రం కూడా వైమానిక దాడుల్లో దెబ్బతిందని ఇరాన్ మీడియా నివేదించింది. అయితే అమెరికా, ఇజ్రాయెల్‌లు ఈ దాడులపై ఎలాంటి ప్రకటన విడుదల చేయలేదు.



# డెకాయిట్‌లో రొమాన్స్ సీన్స్ కష్టంగా అనిపించాయి

అడివి శేష్ హీరోగా, మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించిన తాజా చిత్రం 'డెకాయిట్'. షానియల్ డియో దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో అనురాగ్ కశ్యప్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ నెల 10న విడుదల కానుంది. ఇటీవల విడుదలైన ట్రైలర్ బట్టి చూస్తే..ఇది లవ్‌స్టోరీతో కూడిన యాక్షన్ సినిమా అని అర్థమవుతుంది. ఇందులో హరి పాత్రలో హీరో అడివి శేష్, సరస్వతి పాత్రలో మృణాల్ ఠాకూర్ కనిపించనున్నారు. అయితే మృణాల్ తొలిసారి ఇందులో యాక్షన్ సీన్స్ కూడా చేసింది. అంతేకాదు ఓ పాపకు తల్లిగానూ నటించింది. అయితే ఈ సన్నివేశాలన్నీ ఈజీగానే చేసింది కానీ.. రొమాన్స్ సీన్సే కాస్త ఛాలెంజింగ్‌గా అనిపించాయట. ఈ విషయాన్ని స్వయంగా మృణాలే చెప్పింది. డెకాయిట్ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా ఆదివారం మృణాల్ మీడియాతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఈ సినిమాలో ఛాలెంజింగ్‌గా అనిపించిన సన్నివేశాలేంటని ఓ విలేకరి అడగ్గా.. ఈ విధంగా సమాధానం ఇచ్చింది. 'యాక్షన్ సీన్లు నాకు ఇబ్బంది కాలేదు కానీ.. రొమాన్స్ సన్నివేశాలే ఛాలెంజింగ్‌గా అనిపించాయి. ఇదొక డిఫరెంట్ లవ్‌స్టోరీ సినిమా. ఇందులో హీరోపై కోపం ఉన్నప్పటికీ.. పాస్ట్‌లో ప్రేమగా ఉండాలి. రొమాన్స్ చేయాలి. అలా నటించడం నాకు సవాల్‌గా అనిపించింది. సరస్వతి పాత్ర నా కెరీర్‌లో గుర్తుండిపోతుంది' అన్నారు. ఇక స్టోరీ నచ్చడంతో ఈ సినిమాకు పారితోషికం కూడా తగ్గించుకున్నట్లు మృణాల్ చెప్పుకొచ్చింది.



# 'బైకర్'పై రామ్ చరణ్ ప్రశంసలు .. శర్వానంద్ సినిమాకు మెగా బూస్ట్!

టాలీవుడ్‌లో ఇటీవల విడుదలైన సినిమాల్లో ప్రత్యేక కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం బైకర్. శర్వానంద్ హీరోగా నటించిన ఈ రేసింగ్ బ్యాక్‌డ్రాప్ ఎమోషనల్ డ్రామా మంచి స్పందనను సొంతం చేసుకుంది. దర్శకుడు అభిలాష్ కృష్ణ తెరకెక్కించిన ఈ చిత్రం విమర్శకుల ప్రశంసలు అందుకుంటోంది. ఈ సినిమాపై తాజాగా మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ స్పందించడం హాట్ టాపిక్‌గా మారింది. 'బైకర్' గురించి చాలా మంచి విషయాలు వింటున్నానని, ఇలాంటి అరుదైన కాన్సెప్ట్‌తో సినిమా తీసినందుకు యూవీ క్రియేషన్స్‌కు హ్యాట్సాఫ్ అంటూ చరణ్ ప్రశంసలు కురిపించారు. ఇక ఈ సినిమాలో శర్వానంద్, డా. రాజశేఖర్ నటనకు మంచి స్పందన వస్తుండటం ఆనందంగా ఉందని చరణ్ పేర్కొన్నారు. ముఖ్యంగా తండ్రి--కొడుకు భావోద్వేగాలను హైలైట్ చేస్తూ వచ్చిన సన్నివేశాలు ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటున్నాయని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. దర్శకుడు అభిలాష్ కృష్ణ ఇలాంటి యూనిక్ కాన్సెప్ట్‌ను ఎంచుకుని తెరకెక్కించడం గొప్ప విషయమని రామ్ చరణ్ అభినందించారు. ప్రస్తుతం కమర్షియల్ ఫార్ములా సినిమాల మధ్య ఇలాంటి కొత్త ప్రయత్నాలు రావడం ఇండస్ట్రీకి మంచి సూచిక అని ఆయన అభిప్రాయపడ్డారు. రామ్ చరణ్ వంటి స్టార్ హీరో నుంచి వచ్చిన ఈ ప్రశంసలు 'బైకర్' సినిమాకు మరింత హైప్ తీసుకువచ్చాయి. ఇప్పటికే పాజిటివ్ టాక్‌తో థియేటర్లలో రన్ అవుతున్న ఈ చిత్రం, ఇప్పుడు మరింత ప్రేక్షకులను ఆకర్షించే అవకాశాలు ఉన్నాయని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. బైకర్ పై రామ్ చరణ్ చేసిన కామెంట్స్ సినిమా యూనిట్‌కు పెద్ద బూస్ట్‌గా మారాయి. శర్వానంద్ కెరీర్‌లో మరో సక్సెస్‌గా ఈ చిత్రం నిలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక రామ్ చరణ్ ప్రస్తుతం పెద్ది సినిమాతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. ఈ మూవీ ఏప్రిల్ 30న విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్‌కి మంచి టాక్ వచ్చింది. పెద్ది కూడా బాక్సాఫీస్‌ని షేక్ చేయనుందని అంటున్నారు.

# కొత్త అనుభూతిని పంచేలా 'డైమండ్ డెకాయిట్'



పార్థ గోపాల్ హీరోగా నటించి, నిర్మించిన చిత్రం 'డైమండ్ డెకాయిట్'. సూర్య జి. యాదవ్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో మేఘన హీరోయిన్. ఈ నెల 10న ఈ చిత్రం విడుదల కానుంది.. ఈ చిత్రం ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ వాకాడ అప్పారావు, నిర్మాత శిరీష్ రెడ్డి, నటుడు శివాజీ రాజా పాల్గొని, 'డైమండ్ డెకాయిట్' విజయం సాధించాలని ఆకాంక్షించారు. పార్థ గోపాల్ మాట్లాడుతూ-- "సస్పెన్స్, ఎమోషన్స్, థ్రిల్... ఇలా అన్నీ కలిసిన పూర్తి ఎంటర్‌టైనర్ 'డైమండ్ డెకాయిట్'. ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచుతుంది" అని తెలిపారు. "వైవిధ్యమైన కథాంశంతో మా సినిమా తీశాం. థియేటర్‌లో వీక్షించి, యూనిట్‌ని సపోర్ట్ చేయాలి" అని సూర్య జి. యాదవ్ పేర్కొన్నారు.

# సోనాక్షి ప్రెగ్నెన్సీ రూమర్స్‌పై పూనమ్ సిన్హా క్లారిటీ.. నన్ను ఎన్నిసార్లు నానమ్మను చేశారో లెక్కే లేదు..





బాలీవుడ్ స్టార్ హీరోయిన్ సోనాక్షి సిన్హా, ఆమె భర్త జహీర్ ఇక్బాల్ వైవాహిక జీవితంపై సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు పుకార్లు వినిపిస్తూనే ఉన్నాయి. ముఖ్యంగా గత కొంతకాలంగా సోనాక్షి గర్భవతి అనే వార్తలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. తాజాగా ఈ రూమర్స్‌పై సోనాక్షి తల్లి పూనమ్ సిన్హా స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.ఒక ప్రైవేట్ కార్యక్రమంలో మీడియాతో మాట్లాడిన పూనమ్ సిన్హా, సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై హాస్యాస్పదంగా స్పందించారు. "సోషల్ మీడియా వల్ల నన్ను ఇప్పటికే ఎన్నిసార్లు నానమ్మను చేసేశారో లెక్కే లేదు!" అంటూ నవ్వుతూ చెప్పారు. అయితే ఆ సంతోషకరమైన రోజు నిజంగా వచ్చినప్పుడు అందరికీ తెలుస్తుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సోనాక్షి జననం గురించి గుర్తుచేసుకున్న పూనమ్, మా ఇంట్లోకి ఆడపిల్ల అడుగుపెట్టిన రోజు మా జీవితంలోనే గొప్ప రోజు. ఆడపిల్లలు లేని జీవితం అసంపూర్ణంగా ఉంటుంది. ప్రతి ఇంట్లోనూ ఒక ఆడపిల్ల ఉండటం ఎంతో ప్రత్యేకం అంటూ భావోద్వేగానికి గురయ్యారు. ఇటీవల ముంబైలో జరిగిన ఓ కార్యక్రమంలో సోనాక్షి ఎరుపు దుస్తుల్లో కనిపించగా, ఆమె చేతిని పొట్టపై ఉంచుకున్న తీరు చూసి నెటిజన్లు గర్భవతి అని ఊహాగానాలు మొదలుపెట్టారు. దీంతో సోషల్ మీడియాలో మరోసారి ప్రెగ్నెన్సీ రూమర్స్ వైరల్ అయ్యాయి. ఈ తరహా పుకార్లపై గతంలోనే సోనాక్షి సిన్హా తనదైన శైలిలో స్పందించారు. "కేవలం చేతిని పొట్టపై పెట్టుకున్నందుకు నన్ను గర్భవతిని చేసేశారు. మానవ చరిత్రలోనే 16 నెలలు గర్భంతో ఉన్న వ్యక్తిగా నాకు రికార్డు ఇచ్చేశారు" అంటూ సరదాగా సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. అటు జహీర్ ఇక్బాల్ కూడా ఒక వేడుకలో సోనాక్షి పొట్టపై చేయి వేసి "జాగ్రత్త" అంటూ సరదాగా స్పందించడం అప్పట్లో వైరల్ అయింది. సోనాక్షి, జహీర్ ప్రేమకథ కూడా ఆసక్తికరమే. 2013లో సల్మాన్ ఖాన్ ఇచ్చిన పార్టీలో తొలిసారి కలుసుకున్న వీరు, దాదాపు ఏడేళ్ల పాటు ప్రేమలో ఉన్నారు. చివరకు 2024లో ముంబైలో సన్నిహితుల సమక్షంలో స్పెషల్ మ్యారేజ్ యాక్ట్ కింద రిజిస్టర్ మ్యారేజ్ చేసుకున్నారు. అనంతరం సినీ ప్రముఖుల కోసం గ్రాండ్ రిసెప్షన్ నిర్వహించారు.



# కింగ్ ఖాన్ హాలీవుడ్ ఎంట్రీ? 'ది వైట్ లోటస్' వెబ్ సిరీస్‌లో షారూఖ్.!

ప్రముఖ హాలీవుడ్ వెబ్ సిరీస్ 'ది వైట్ లోటస్' మూడో సీజన్ గురించి సోషల్ మీడియాలో ఒక ఆసక్తికరమైన వార్త ప్రస్తుతం వైరల్‌గా మారింది. బాలీవుడ్ బాద్‌షా షారూఖ్ ఖాన్ ఈ క్రేజీ సిరీస్‌లో నటించబోతున్నారంటూ నెట్టింట పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. హెచ్‌బీఓ ఛానెల్‌లో అత్యంత పాపులర్ అయిన డార్క్ కామెడీ డ్రామా సిరీస్ 'ది వైట్ లోటస్'. దీని మూడో సీజన్ చిత్రీకరణ థాయ్‌లాండ్‌లో జరుగుతోంది. అయితే, ఈ సిరీస్ నుంచి బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకోనే తప్పుకుందనే వార్తలు వచ్చిన కొద్ది రోజులకే.. ఆ స్థానంలోకి షారూఖ్ ఖాన్ రాబోతున్నారంటూ ఊహాగానాలు మొదలయ్యాయి. అయితే ఈ వార్తల్లో ఎలాంటి నిజం లేదని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. షారూఖ్ ఖాన్ ప్రస్తుతం తన సొంత భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నాడని. హాలీవుడ్ షోలలో నటించే ఆలోచన ఆయనకు ప్రస్తుతానికి లేదని వెల్లడించినట్లు తెలుస్తుంది. మరోవైపు 'ది వైట్ లోటస్' టీమ్ గానీ, షారూఖ్ మేనేజ్‌మెంట్ గానీ ఈ వార్తలపై ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.

The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079.
mail : vaarthasandhya@gmail.com, www.vaarthasandhya.com epaper.vaarthasandhya.com. Cell : 73961 22101 , 99517 51662.